ప్రజాశక్తి

ఆదివారం 7 మే 2023

1

అనంతపురం | శ్రీ సత్యసాయి

జెడ్పీ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీచరణ్

- సంక్షేమ పథకాలే కాదు... అభివృద్ధి కావాలి
- జెడ్పీ సర్వసభ్య సమావేశంలో సభ్యుల డిమాండ్
- ముగ్గురు జెడ్పీటీసీల వాక్ అవుట్
- ముఖ్య ప్రజాప్రతినిధుల గైర్హాజరు

జెడ్పీ సమావేశానికి హాజరైన జెడ్పీటీసీలు, ఎంపీపీలు..

నిధులేమయ్యాయి..?

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

స్థానిక సంస్థల నిధులు ఏమయ్యాయని జడ్పిటిసి సభ్యులు పలువురు అధికారులను నిలదీశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు ఇప్పటి వరకు మండలాల్లో ఎందుకు ఖర్చు పెట్టలేదని ప్రశ్నించారు. అధికార పార్టీ సభ్యుల నిరసనలు, వాకౌట్‌ల నడమ జెడ్పీ సర్వసభ్యసమావేశం రసాభాసగా సాగింది. అనంతపురం నగరంలోని స్థానిక జెడ్పీ కార్యాలయం సమావేశం హాలులో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన ఉమ్మడి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికార పార్టీ సభ్యులే సమస్యలపై పెద్దఎత్తున నిలదీశారు. ప్రధానంగా 15వ ఆర్థిక సంఘం నిధులు ఏమయ్యాయని ప్రశ్నించారు. నిధులు మంజూరైనా పనులు చేపట్టలేకపోవడానికి కారణం ఏమిటని ప్రశ్నించారు. వజ్రకరూరు జెడ్పీటీసీ సభ్యురాలు నిధులు ఎక్కడికిపోయాయో చెప్పాలని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి చేపడుతున్న ఇంటింటికీ చేరుతున్నాయన్నారు. ఈ ఒక్క వాటితోనే వచ్చే ఎన్నికల్లో ఓట్లకు వెళ్లలేమని చెప్పారు. అభివృద్ధిని చేపట్టాల్సిన అవసరముందని చెప్పారు. గడపగడపకూ వెళ్తే సమస్యలు చెబుతున్నారన్నారు. వాటిని తీర్చాలంటే వచ్చిన నిధులు ఏమయ్యాయో చెప్పే పరిస్థితి ఇక్కడ లేదని చెప్పారు. ఇదే అంశాన్ని ఒడిసి, గుమ్మగట్ట జెడ్పీటీసీలు లేవనెత్తారు. దీనికి మంత్రి ఉషశ్రీచరణ్, జిల్లా కలెక్టరు గౌతమి కలుగజేసుకుని నిధులను సద్వినియోగపరుస్తామని సర్దిజెప్పే ప్రయత్నం చేసినా పై ముగ్గురు వినలేదు. సభ నుంచి వాకౌట్ చేశారు. అనంతరం మంత్రి ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులు ఎవరెవరికీ రాలేదని అడుగగా మరో పది మంది వరకు జడ్పిటిసిలు చేతులెత్తారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కొన్ని మండలాలు ప్రతిపాదనలు పంపలేదన్నారు. వెంటనే పంపే విధంగా జడ్పిటీసీలు, ఎంపిపిలు చొరవ తీసుకోవాలని సూచించారు. తాము ఇక్కడి నుంచి చర్యలు తీసుకుంటామని వివరించారు. ఎంపిపి, జడ్పిటిసిలకు తగిన గౌరవం ఇవ్వాలని, ప్రొటోకాల్

మిగతా 3లో

డిఇఒ కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న డిఇఒ

అనంతలో 'పది' ఉత్తీర్ణత

66.25 శాతం

- గతం కంటే 16.57 శాతం మెరుగుదల
- బాలికలదే పైచేయి
- ఫలించిన నైట్ విజన్ కార్యక్రమం : డిఇఒ

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

పదవ తరగతి ఫలితాల ఉతీర్ణతలో అనంతపురం జిల్లా ఈ ఏడాది 16.55 శాతం మెరుగుదల సాధించింది. ఈ సారి 66.25శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లా వ్యాప్తంగా 29,666 మంది పరీక్షలు రాయగా అందులో 19,654 మంది ఉతీర్ణత సాధించారు. 10,012 ఫైయిల్ అయ్యారు. ఇందులో 15,307 మంది బాలురు పరీక్షలు రాయగా 9594 మంది ఉతీర్ణత సాధించారు. బాలుర ఉత్తీర్ణత శాతం 62.68గా

మిగతా 3లో

శ్రీ సత్యసాయిలో 'పది' ఉత్తీర్ణత

61.81 శాతం

గతం కంటే మెరుగైన ఫలితాలు

ఆత్మహత్య చేసుకున్న సుహాసిని

'పది' విద్యార్థిని ఆత్మహత్య

పదోతరగతి ఫెయిల్ అయ్యాయన్న మనస్తాపంతో విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శ్రీసత్యసాయి జిల్లా ఓబుళదేవరచెరువు మండలం నవాబ్‌కోట గ్రామంలో శనివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన సుహాసిన పరీక్ష తప్పానని తెలియగానే ఇంట్లో చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అనంతపురం జిల్లా పుట్లూరు మండలం ఓబుళాపురం గ్రామంలో మరో విద్యార్థి శివకుమార్ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు.

పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం

కలెక్టర్ ఎం.గౌతమి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటుచేసేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని కలెక్టర్ ఎం.గౌతమి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్ పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలను అన్నిరకాలుగా ప్రోత్సహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమల స్థాపనతోనే జిల్లా అభివద్ధి చెందుతుందన్నారు. జిల్లాలో నూతన పరిశ్రమలు స్థాపించేందుకు పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లాలో 2015-20 ఇండస్ట్రియల్ పాలసీలో 6 యూనిట్లు రూ.7.87 లక్షలు, 2020-23 ఇండస్ట్రియల్ పాలసీలో ఒక యూనిట్‌కు రూ.78,525 రూపాయలు, వైఎస్సార్ జగనన్న బడుగు వికాసం కింద 22 యూనిట్లకు రూ.366.91 లక్షల సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. సింగల్ విండో పోర్టల్ నందు మార్చ్

మిగతా 3లో

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి

వైస్ ఎంపిపి భర్తపై చేయిచేసుకున్న కానిస్టేబుల్

12లో

సమస్యల పరిష్కారంలో

సచివాలయ ఉద్యోగులది కీలకపాత్ర

కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి - బుక్కపట్నం

ప్రజా సమస్యల పరిష్కారంలో సచివాలయ ఉద్యోగులది కీలక పాత్ర అని కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం మండలంలోని గూనిపల్లి గ్రామ సచివాలయం, బుచ్చయ్య గారి పల్లిలో జగనన్న ఇళ్ల నిర్మాణాలు, నాడు నేడు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సచివాలయ వ్యవస్థలో విధులు నిర్వహించే ఉద్యోగులు ప్రజా సమస్యల పరిష్కారంలో కీలకపాత్ర

మిగతా 3లో

జగనన్న కాలనీని పరిశీలిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

పది ఫలితాల్లో జెడ్పీ పాఠశాల విద్యార్థిని ప్రతిభ

కదిరి అర్బన్ : పది ఫలితాల్లో పట్టణములోని జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల విద్యార్థిని ప్రతిభ కనపర్చింది. పాఠశాలకు చెందిన అతిఫా 586 మార్కులు సాధించినట్లు ప్రధాన ఉపాధ్యాయురాలు శాంతమ్మ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మరి కొంతమంది విద్యార్థులకు 500 పైన మార్కులు సాధించినట్లు ఆమె చెప్పారు.

నల్లమాడలో అత్యుత్తమ ఫలితాలు

నల్లమాడ : పదో తరగతి పరీక్షల్లో నల్లమాడ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 127 మందికి 75 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ పాఠశాలకు చెందిన మహేంద్ర 573 మార్కులు సాధించి టాపర్ గా నిలిచాడని హెచ్ఎం రమణప్ప తెలిపారు. ఎర్రవంకపల్లి పాఠశాలలో 18 మంది విద్యార్థులకు 8 మంది ఉత్తీర్ణులయ్యారని ఈ పాఠశాల హెచ్ఎం భాస్కర్ రెడ్డి తెలిపారు. రెడ్డిపల్లి పాఠశాలలో 88 మందికి 31 మంది ఉత్తీర్ణులైనట్లు హెచ్ఎం శ్రీనివాసులు తెలిపారు. నల్లమాడ ఎస్టీ బాలుర ఆశ్రమ పాఠశాలలో 34 మందికి 19 పాస్ అయినట్లు హెచ్ఎం స్వామి తెలిపారు. కేజీబీవీ ఎస్టీ బాలికల పాఠశాలలో 42 మందికి 26 మంది, దొన్నికోట పాఠశాలలో 30 మందికి 20 మంది, సి. బడవాండ్లపల్లి పాఠశాలలో 20 మందికి 12 మంది, రామాపురం వద్దగల అంబేద్కర్ ఎస్సీ బాలికల పాఠశాలలో 77 మందికి 67 మంది ఉత్తీర్ణులైనట్లు ఆ పాఠశాలల హెచ్ఎంలు తెలిపారు. నల్లమాడ పాత బాలాజీ ప్రైవేట్ పాఠశాలలో 27 మందికి 26 మంది ఉత్తీర్ణులయ్యారని కరస్పాండెంట్ వెంకటరెడ్డి తెలిపారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

కదిరి టౌన్ : పట్టణంలోని పదవ వార్డులో నిత్యావసర సరుకులు పంపిణీకి రెండు సంవత్సరాలుగా వాహనం లేకపోవడంతో ఆ వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు. దీంతో కౌన్సిలర్ దిల్షాదున్నీసా, కెఎస్. బాహద్దీన్ సమస్యను సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించారు. దీంతో అధికారులు వాహనాన్ని సమకూర్చారు. శనివారం నుండి 10 వ వార్డు ప్రజలకు వాహనం అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా వాహనం వార్డుకు చేరుకోవడంతో ఇంటి వద్దకే సరుకుల పంపిణీ జరిగింది. వాహనం ద్వారా కుమ్మర వీధిలో సరుకులు పంపిణీని అవార్డు కౌన్సిలర్‌తో పాటు వైసిపికదిరి పట్టణ అధ్యక్షులు కె ఎస్ బహవుద్దీన్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వాహన ఆపరేటర్ షబ్బీర్, వార్డ్ వాలంటీర్ దర్బారున్నీసా, గృహసారథులు మస్తాన్‌ఖాన్, సూర్జహాన్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

తలుపుల విద్యార్థుల హవా

తలుపుల : పది ఫలితాల్లో మండల పరిధిలోని ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు హవా కొనసాగించారు. మండల వ్యాప్తంగా 80శాతం ఉత్తీర్ణత నమోదయింది. శ్రీవాణి హై స్కూల్‌లో 21 విద్యార్థులకు గాను 20 మంది పాస్ అయ్యారు.

ఈశ్వరమ్మకు నివాళి

పుట్టపర్తి అర్బన్ : సత్యసాయి మాతృమూర్తి ఈశ్వరమ్మ 51 వ వర్ధంతి సందర్భంగా పలువురు నివాళులు అర్పించారు. శనివారం పట్టణంలోని సమాధి రోడ్డులో గల ఈశ్వరమ్మ సమాధి వద్ద పలువురు నివాళులు అర్పించారు. సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్ దంపతులు వారి కుటుంబ సభ్యులు సమాధి వద్ద నూతన వస్త్రాలు సమర్పించి నివాళులు అర్పించారు. ప్రతి ఏటా మే 6న ఈశ్వరమ్మ డేగా నిర్వహిస్తారు. పలువురు దేశ విదేశీ భక్తులు, పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ హాల్ లో సంగీత కచేరి నిర్వహించారు.

చేనేత ఇంట మెరిసిన విద్యాకుసుమం

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

పది ఫలితాల్లో ఓ చేనేత వర్గానికి చెందిన విద్యార్థిని అత్యుత్తమ మార్కులు సాధించింది. ధర్మవరం పట్టణానికి చెందిన చేనేత వర్గానికి చెందిన గురుజాల సుబ్రమణ్యం, యశోద దంపతుల ఏకైక కుమార్తె గురుజాల పూజిత జీవనజ్యోతి పాఠశాలలో పదవతరగతి చదివి పది పరీక్షలురాసింది. శనివారం విడుదలైన పది ఫలితాలలో 591 మార్కులు సాధించి పట్టణ టాపర్గా నిలిచింది.దీంతో తల్లిదండ్రులతో పాటు పాఠశాల యాజమాన్యం ఆ విద్యార్థినిని అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థి పూజిత మాట్లాడుతూతాను బీటెక్ చేసి సాఫ్ట్‌వేర్ రంగం వైపు వెళ్లానని చెప్పింది.

13న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి - కదిరి టౌన్

రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు ఈనెల 13న పట్టణంలోనికోర్టు ఆవరణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి ఎస్ జయలక్ష్మి తెలిపారు. మెగా లోక్ అదాలత్ పురస్కరించుకుని శనివారం స్థానిక కోర్టు ఆవరణంలో న్యాయవాదులు, పోలీసు శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఏళ్ల తరబడి కొనసాగుతున్న కేసులు పరిష్కారం అయ్యే విధంగా అధిక సంఖ్యలో కేసులు రాజీ చేయాలని ఆమె కోరారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు లింగాల లోకేష్ రెడ్డి , సీనియర్ న్యాయవాదులు, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - ముదిగుబ్బ

మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయాన్ని టిడిపి ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ శనివారం ప్రారంభించారు మండల వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భారీగా తరలి రావడంతో ముదిగుబ్బలో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ మండలంలో తెలుగుదేశం పార్టీకి బలమైన కార్యకర్తలు ఉన్నారని వారందరినీ ఏకతాటి పైకి తెచ్చి ఈసారి ఈ మండలంలో అత్యధికంగా మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కరణం ప్రభాకర్, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి రమేష్ బాబు, కనుమ చంద్ర, మహబూబ్ పీరా, శేషాద్రి నాయుడు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ జాతరకు విరాళం అందజేత

విరాళం అందజేస్తున్న డాక్టర్ బత్తల హరిప్రసాద్

ప్రజాశక్తి -కదిరి టౌన్

మొలకల పున్నమి పురస్కరించుకొని నంబుల పూలకుంట లో జరుగుతున్న ఎల్లమ్మ జాతర నిర్వాహణకు వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్ విరాళం అందజేశారు. శనివారం నిర్వహించిన జాతరలో పాల్గొన్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రయ నిర్వాహకు 50వేల రూపాయలను విరాళం గా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పి. కుంట సింగిల్ విండో అధ్యక్షులు జగదీశ్వర్‌రెడ్డి, వైసిపికదిరి పట్టణ అధ్యక్షులు బాహద్దీన్,లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగాల లోకేశ్వర్ రెడ్డి, బీసీ నాయకులు సంపంగి గోవర్ధన్, విద్యార్థి సంఘ రాష్ట్ర నాయకులు రాఘవేంద్ర, ముబారక్, బత్తల యువసేన నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి ఆర్థికసాయం : తలుపుల మండలం గంజి వారి పల్లికి చెందిన శ్రీలత, రూపేష్ వివాహానికి వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్ ఆర్థికసాయం అందజేశారు.

టెన్నిస్ శిక్షణ తరగతులు ప్రారంభం

ధర్మవరం టౌన్ : పట్టణంలోని కళాజ్యోతిలో ఉచిత వేసవి, చెస్, టేబుల్ టెన్నిస్ శిక్షణ శిబిరం శనివారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రూరల్ సిఐ మన్సూరుద్దీన్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. సిఐ మాట్లాడుతూ వేసవికాలంలో ఇటువంటి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు సింగనమల రామకృష్ణ, స్టేట్ పీడీపీఈటీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె. రామకృష్ణ, స్టేట్ సెక్రటరీ వెంకటేశులు, రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు రఘు, టీచర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు కల్పించండి

హిందూపురం : యువతకు ఉద్యోగాలు కల్పించాలని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మందు..గంజాయి వద్దు .. ఉద్యోగాలు ముద్దు అనే నినాదంతో పట్టణంలో ర్యాలీ నిర్వహించి మోకాళ్లపై నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు అభి, తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

ధర్మవరం టౌన్ : పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో ఈనెల 8వ తేదీ నుండి జూన్ 11వ తేదీ వరకు నిర్వహించే వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ గజ్జల శివ కోరారు. ఈ వేసవి సెలవుల్లో గ్రంథాలయములోని వివిధ రకాల విజ్ఞాన పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి అంజలి సౌజన్య వతి, సిబ్బంది రమణ నాయక్, సత్యనారాయణ, శివమ్మ, టీచర్ నరసింహులు, ఎల్ఐసి ఏజెంట్ నాగరాజు, నారాయణస్వామి, ముకుంద తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కోఆప్షన్ మెంబర్‌గా షేక్ రఫీక్

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

మునిసిపాలిటీ కోఆప్షన్ సభ్యులుగా షేక్ రఫీక్ ను ఎన్నుకొన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఈ ఎన్నిక జరిగింది. గతంలో కో ఆప్షన్ మెంబర్ గా ఎంపికైన కె. ఆదాం మృతిచెందగా ఎన్నిక అనివార్యమైంది. స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు అధికార పార్టీ పాలకవర్గం ఈ ఎన్నికను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ చైర్మన్లు శ్రీలక్ష్మీ నారాయణ రెడ్డి, తిప్పన్న, కౌన్సిలర్లు చెరువు భాస్కర్ రెడ్డి, సాయి గీత, సూర్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో గో గ్రీన్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - చిలమత్తూరు

ఎపి సిఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలలో అనంతపురం జిల్లా జట్టు తరుపున ఆడిన గో గ్రీన్ విద్యార్థులు రన్నర్స్‌గా నిలిచారు. ఈ టీం లో నైపుణ్యం ప్రదర్శించిన విద్యశ్రీ, ఫీర్‌దోస్, పూజితలను గో గ్రీన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పుట్ బాల్ కోచ్ బాలాజీ మెడల్స్, సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

In the Court of the Senior Civil Judge: Penukonda
I.A.No.500/2022 I.A.No.501/2022 in O.S.No.17/2017
Between:
B.Thimma Reddy, since died by L.Rs B.Honnururappa and others.
...Petitioners/Plaintiffs
And
G.Narasi Reddy and others.
...Respondants/Defendants
Notice to Respondant
To,
R29: G.Nagesh S/o Late G.Venkatappa, Kogira, Roddam (M).
పై దావాలో నీవు 29వ ప్రతివాది పై దావా వాయిదా 10-05-2023వ తేదిన ఉన్నది. కావున నీవు స్వతహాగా గానీ లేదా వకీలు ద్వారా గానీ 10-05-2023వ తేదిన ఉదయం 10.30 గంటలకు వాయిదాకు హాజరు అయి నీకు ఏమైన ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవచ్చును. లేనియెడల దావా నీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియపరచడమైనది.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
జి.దయానందరెడ్డి
వాదితరఫు న్యాయవాది, పెనుకొండ.

బాగేపల్లి న్యూస్....

పుంజుకుంటున్న సిపిఎం.. ఖాళీ అవుతున్న కాంగ్రెస్ ...

సిపిఎం ప్రజాసంఘాల్లో చేరిన నాయకులు

ప్రజాశక్తి - చిలమత్తూరు(బాగేపల్లి నుంచి)

బాగేపల్లి విధాన సభ క్షేత్రంలో గత 10 సంవత్సరాలుగా ఎమ్మెల్యే గా ఉన్న కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో చతికిల పడుతున్న పరిస్థితి నెలకొంది. రోజువారిగా పదుల సంఖ్యలో ప్రజా ప్రతి నిధులుగా ఉన్న నాయకులు, వందలాది మంది కార్యకర్తలు సిపిఐ(ఎం) ప్రజా సంఘాలలో చేరుతున్నారు. గడిచిన పదేళ్లలో కాంగ్రెస్ ఎమ్మెల్యే సుబ్బారెడ్డి చేసిన అభివృద్ధి ఏమీ లేదన్న విమర్శలు విన పడుతున్నాయి. ఇక బీజేపీ మాస్టర్ ప్లాన్ వేసి ముందస్తుగా ధర్మస్థలం ఉచితంగా తీసుకెళ్లినా, తిరుపతి లడ్డులు పంపిణీ చేసినా నిత్యావసర ధరల పెంపు విషయంలో ప్రజలు బిజెపిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో కూడా బిజెపి డీలా పడింది. జెడి సంజయ్ వంటి బలమైన నాయకుడు ప్రచారానికి వచ్చిన ప్రచార సభలో 300 మంది లోపటే ఉండటం అందుకు అద్దం పడుతోంది. ప్రచారం కూడా కేవలం పంచాయతీ,హెూబ్లీ కేంద్రాలకే పరిమితమైంది. దీంతో బిజెపి ప్రభావం పెద్దగా కనిపించ లేదు. సిపిఐ(ఎం) అభ్యర్థి డాక్టర్ అనీల్ కుమార్ ప్రచారంలో దూసుకు పోతున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటును అభ్యర్థిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు అధిక శాతం సిపిఐ(ఎం) వైపు మక్కువ చూపుతున్నారు. దీనికి తోడు జెడిఎస్, రైతుసంఘాలు, విద్యార్థి, యువజన, మహిళ సంఘాలు మద్దతు తెలుపుతున్నాయి. దీంతో సిపిఐ(ఎం) గెలుపు తథ్యం అన్న ప్రచారం ఊపందుకుంది.

In the Court of the Senior Civil Judge: Penukonda
I.A.No.502/2022 in O.S.No.17/2017
Between:
B.Thimma Reddy, since died by L.Rs and others.
...Petitioners/Plaintiffs
And
G.Narasi Reddy and others.
...Respondants/Defendants
Notice to Respondant
To,
R26: Venkatesh S/o Late G.Narasi Reddy, Kambalapalli, Roddam (M).
పై దావాలో నీవు 26వ ప్రతివాది పై దావా వాయిదా 10-05-2023వ తేదిన ఉన్నది. కావున నీవు స్వతహాగా గానీ లేదా వకీలు ద్వారా గానీ 10-05-2023వ తేదిన ఉదయం 10.30 గంటలకు వాయిదాకు హాజరు అయి నీకు ఏమైన ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవచ్చును. లేనియెడల దావా నీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమైనది.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
జి.దయానందరెడ్డి
వాదితరఫు న్యాయవాది, పెనుకొండ.

'పదిలో అనంతపురం జిల్లా టాపర్స్

విద్యార్థి	పాఠశాల	మార్కులు
టి.హన్షిక	శ్రీచైతన్య బాలికలు, కక్కలపల్లి, అనంతపురం	594
కె.సంజన	శ్రీచైతన్య బాలికలు, కక్కలపల్లి, అనంతపురం	594
బి.మెర్సీగ్లాండీ	శ్రీచైతన్య బాలికలు, కక్కలపల్లి, అనంతపురం	593
పి.విశాల్	శ్రీచైతన్య, న్యూరెవెన్యూ కాలనీ, అనంతపురం	593
వై.దీపిక	శ్రీచైతన్య టెక్నో, అనంతపురం	592
జి.నేహఅభిజ్ఞ	శ్రీచైతన్య బాలికలు, కక్కలపల్లి, అనంతపురం	592
ఎ.చరితారెడ్డి	శ్రీచైతన్య బాలికలు, కక్కలపల్లి, అనంతపురం	592
ఇ.హారిక	లక్ష్మి సిన్ట్రీ స్కూల్, అనంతపురం	592
పి.భవ్య	వాగ్దేవి ఇంగ్లీష్‌మీడియం స్కూల్, యాడికి	592

ఉషోదయ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-అనంతపురం

ముస్కాన్

అనంతపురం నగరంలోని ఉషోదయ పాఠశాల విద్యార్థులు పది ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన ముస్కాన్ 560, బసవరాజు 534, రోహిత్ 530 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాల నుంచి 32 మంది పరీక్షలు రాయగా వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ మద్దయ్య తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, అందుకు సహకరించిన ఉపాధ్యాయులను అభినందించారు.

వివి మోడల్ స్కూల్ విద్యార్థుల విక్టరీ

అనంతపురం : పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో రుద్రంపేటలోని వి.వి.మోడల్ స్కూల్ విద్యార్థులు విక్టరీ సాధించినట్లు కరస్పాండెంట్ కె.రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. తమ పాఠశాల విద్యార్థులు 96 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. సుల్తానా 525 మార్కులు, ఓంకార్ నాయక్ 523, డి.కీర్తన515 మార్కులు సాధించి పాఠశాల టాపర్స్‌గా నిలిచారన్నారు. ఇంతటి మంచి ఫలితాలు సాధించేందుకు కష్ట చేసిన ప్రతి ఒక్కరికీ అభినందించారు.

సరస్వతి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అనంతపురం నగరం, కళ్యాణదుర్గం రోడ్డులోని సరస్వతి విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించి విజయకేతనం ఎగుర వేశారు. పాఠశాల నుంచి 28 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందరూ ఉత్తీర్ణులు అయ్యారు. ఎస్.షమీవుల్లా 557, ఎం.ఫారూఖ్ 533, ఎస్.కౌసర్ 506, డి.అఫ్రోజ్‌భాను505, ఎన్.ప్రశాంత్ 502, డి.లిఖిత్ 500 మార్కులు సాధించారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించడం పట్ల సరస్వతి విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ సి.రామచంద్ర, ప్రధానోపాధ్యాయురాలు జమీనా విద్యార్థులను అభినందించారు.

క్రిసెంట్ స్కూల్ విద్యార్థుల విజయదుందుభి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

నగరంలోని క్రిసెంట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విజయదుందుబి మోగించారు. జి.జ్యోత్స్నసింహ 567 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. శిరీష564, జాస్మిన్ 528, రిషితాప్రీతమ్510, డి.దిల్షాద్ 508 మార్కులు సాధించారు. మిగతా విద్యార్థులు కూడా అత్యుత్తమ మార్కులు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ షమీమ్ షఫీవుల్లా తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన తమ పాఠశాల విద్యార్థులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఇందుకు సహకరించిన బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లి తండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

పది ఫలితాల్లో విజయపబ్లిక్ స్కూల్ విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-అనంతపురం

పదోతరగతి ఫలితాల్లో అనంతపురం నగరంలోని ఆజాద్‌నగర్‌లోని విజయపబ్లిక్ స్కూల్ విద్యార్థులు సత్తా చూపారు. పాఠశాలలో 34 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 30 మంది పాస్ అయ్యారు. కెపి.అభిషేక్ 577 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచినట్లు కరస్పాండెంట్ జి.గంగాధర్, ప్రిన్సిపాల్ పి.తేజస్విని పేర్కొన్నారు. 500 మార్కులు పైన 10 మంది విద్యార్థులు సాధించారన్నారు. 90 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ స్థాయి ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఇతర అధ్యాపక సిబ్బంది అభినందించారు.

శ్రీప్రగతి విద్యానికేతన్ విద్యార్థుల ప్రతిభ

అనంతపురం : పది ఫలితాల్లో అనంతపురం సిండికేట్‌నగర్‌లోని శ్రీప్రగతి విద్యానికేతన్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. పాఠశాలకు చెందిన ఎన్.స్నేహలత 546 మార్కులతో టాపర్‌గా నిలిచింది. ఎన్.దివ్య(540), సి.తేజస్విణి(514) మార్కులు సాధించారు. పాఠశాలలో 15 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 13 మంది ఉత్తీర్ణులు అయ్యారని పాఠశాల కరస్పాండెంట్ జి.వరదరాజులు తెలిపారు. 500 మార్కులు పైన ముగ్గురికి వచ్చినట్లు పేర్కొన్నారు. గతంలో కంటే తమ పాఠశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ , అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు.

లిటిల్‌ఫ్లవర్ పాఠశాల విద్యార్థుల జయకేతనం

అనంతపురం : పదో తరగతి ఫలితాల్లో స్థానిక ఆదిమూర్తినగర్‌లోని లిటిల్‌ఫ్లవర్ మాంటిస్సోరి ఇంగ్లీషు మీడియం ప్రైమరి, హైస్కూల్ విద్యార్థులు జయకేతనం ఎగురవేశారు. పాఠశాలలో 26 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 18 మంది ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలకు చెందిన ఎస్.అఫ్మి(482) మార్కులతో టాపర్‌గా నిలిచిందని కరస్పాండెంట్ ఎస్.ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు. దాదాపు 80 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

నవత పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

అనంతపురం : పదోతరగతి ఫలితాల్లో రూరల్ పరిధిలోని ప్రజాశక్తినగర్ నవత పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. పాఠశాలలో వినీల్‌కుమార్‌రెడ్డి(579) మార్కులతో అత్యధికంగా సాధించారని కరస్పాండెంట్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. 30 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 98 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఫలితాలు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

గుడ్‌చిల్డ్రన్ ఇంగ్లీషు మీడియం విద్యార్థుల విజయదుందుభి

అనంతపురం : పదోతరగతి ఫలితాల్లో మారుతీనగర్‌లోని గుడ్‌చిల్డ్రన్ ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులు విజయదుందుభి మోగించారు. మొత్తం 106 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. జి.జస్వంత్(586) మార్కులతో టాప్‌లో నిలిచారు. ఎం.మానస(584), అఫ్రిన్‌భాను(583) మార్కులు సాధించారు. 500 పైన 51 మంది మార్కులు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ జి.చంద్ర, ప్రిన్సిపాల్ జి.పవన్‌కుమార్ తెలిపారు. 550 మార్కులు పైన 31 మంది విద్యార్థులు సాధించారన్నారు. ఇంతటి ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. తమ పాఠశాలలో విద్యార్థులు ఐఐటి, జెఇఇ పరీక్షలకు ప్రిపరేషన్ చేయించడం జరుగుతుందన్నారు.

విశ్వ భారతి విజయభేరి

అనంతపురం : పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో నగరంలోని కొవ్వూరు నగర్‌కు చెందిన విశ్వభారతి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ అనసూయ తెలిపారు. తమ పాఠశాల నుంచి 94 మంది పరీక్షలకు హాజరు కాగా, 92 మంది ఉత్తీర్ణులు అయ్యారన్నారు. పాఠశాలకు చెందిన ప్రీతి అలరుద్దీన్ 591 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచారని చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం సుగుణాకర్ అనసూయ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

మొదటి పేజీ తరువాయి

నిధులేమయ్యాయి..?

పాటించాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. అనంతరం గృహ నిర్మాణంపై జరిగిన సమావేశంలో కలెక్టర్ గౌతమి మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతం చేసే విధంగా ప్రోత్సహించాలని సభ్యులను కోరారు. వ్యవసాయ శాఖపై జరిగిన సమీక్షలో గతంలో రెయిన్‌గన్లు ఇచ్చినవి ఇంత వరకు రికవరీ చేయాలేదని సభ్యులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. అదే విధంగా కౌలురైతులకు ప్రభుత్వం వైపు నుంచి సహకారం అందించాలని కోరారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. తగిన చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు.

ముఖ్య ప్రజాప్రతినిధులంతా గైర్హాజరు

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ముఖ్య ప్రజాప్రతినిధులెవరూ హాజరవలేదు. మంత్రి ఉషశ్రీచరణ్, ఎమ్మెల్సీ మంగమ్మ మాత్రమే హాజరయ్యారు. తక్కిన ఎమ్మెల్యేలు, ఎంపీలెవ్వరూ హాజరవలేదు. సమావేశం కూడా మొక్కుబడిగానే సాగిందని చెప్పాలి. ప్రధానమైన సమస్యలపై లోతైన చర్చ ఏదీ జరగలేదు. వ్యవసాయం, డిఆర్‌డిఎ, విద్య, హౌసింగ్‌లపై మాత్రమే చర్చ జరిగింది. మధ్యాహ్నం భోజన విరామ సమయానికి సమావేశాన్ని ముగించేశారు.

'పది'లో 66.25 శాతం ఉత్తీర్ణత

ఉంది. బాలికలు 14,359 మందికి గాను 10,060 మంది ఉత్తీర్ణత సాధించారు. వారి ఉత్తీర్ణత 70.06 శాతం ఉంది. మొదటి శ్రేణిలో జిల్లా వ్యాప్తంగా 14,652 మంది, ద్వితీయశ్రేణిలో 3460 మంది, తతీయ స్థాయిలో 1542 మంది ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో అత్యధిక ఉత్తీర్ణత సాధించిన మండలాల్లో తాడిపత్రి ఉండగా, ద్వితీయ శ్రేణిలో అనంతపురం మండలం ఉంది. చివరి స్థానంలో కూడేరు మండలం నిలిచింది. తాడిపత్రి మండలంలో 2418 మందికి విద్యార్థులకు గాను 1921 మంది ఉత్తీర్ణులు అయ్యారు. రెండవ స్థానంలో అనంతపురం మండలంలో 7265 మందికి గాను 5686 మంది పాస్ అయ్యారు. కూడేరులో 337 మంది పరీక్షలు రాయగా అందులో కేవలం 122 మంది మాత్రమే పాస్ అయ్యారు. జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు 16 ఉన్నాయి. గతేడాదికి ఈఏడాదికి 16.55 శాతం పెరిగింది.

ఫలించిన నైట్ విజన్

ఈ సారి పది ఫలితాలు మెరుగవ్వాలన్న ఉద్దేశంతో జిల్లా విద్యాశాఖ అధికారులు నైట్ విజన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పరీక్షలకు నెల ముందు విద్యార్థులను రాత్రిపూట పాఠశాలల్లో చదివించారు. డిఇఒ సాయిరాం ఈ కార్యక్రమంపై శ్రద్ధపెట్టి ఆయా పాఠశాలలను నిరంతరం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమం మంచి ఫలితాలను ఇచ్చి గతేడాది కంటే ఈ ఏడాది 16.55 శాతం ఫలితాల మెరుగునకు దోహదం చేసింది. ఈ సారి ఫలితాలు ఆశాజనకంగానే వచ్చాయని, వచ్చే ఏడాది మరింత ఎక్కువ శాతం ఫలితాలు వచ్చేలా కృషి చేస్తామని డిఇఒ సాయిరాం తెలిపారు. పది ఫలితాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ అనంతపురం జిల్లా అనంతరం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డిఇఒ, ఇతర అధికారులు కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో పరీక్షల విభాగం సిబ్బంది గోవింద్ నాయక్, డివైఈవోలు పాల్గొన్నారు.

శ్రీ సత్యసాయిలో పది ఉత్తీర్ణత 61.81 శాతం

పుట్టపర్తి రూరల్ : పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో శ్రీ సత్యసాయి జిల్లా విద్యార్థులు 61.81 శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు. జిల్లావ్యాప్తంగా 22,243 విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 13,749 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వీరిలో బాలురు 6740 మంది, బాలికలు 7009 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం బాలురు 58.27 శాతం, బాలికలు 65.65 శాతం ఉత్తీర్ణత సాధించారు. గతంకంటే ఈ సారి ఫలితాలు మెరుగయ్యాయని డిఇఒ మీనాక్షి తెలిపారు.

పుట్టపర్తి మండలం వ్యాప్తంగా 10 ఉన్నత పాఠశాలలో 614 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా వారిలో 314 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పెడపల్లి ఉన్నత పాఠశాలలో 68 మంది విద్యార్థులకు గాను 32 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా వారిలో మండల టాపర్‌గా నయాజ్‌బాషా 579 మార్కులు సాధించారు. శశిధర్ 564, జి.మనోజ్ కుమార్ 558 మార్కులు సాధించి అదే పాఠశాలలో ప్రథమ ద్వితీయ తతీయ స్థానాలు సాధించడం విశేషం. జగరాజు పల్లి ఆదర్శ పాఠశాలలో 80 మంది విద్యార్థులకు గాను 56 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 70 శాతం ఉత్తీర్ణత శాతం సాధించారు.

పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం

మాసంలో 36 దరఖాస్తులు రాగా అందులో 23 దరఖాస్తులు నిర్దేశించిన గడువులోగా ఆమోదించారని, మిగిలిగిన 12 దరఖాస్తును పెండింగులేకుండా గడువు తేదీ లోపల ఆమోదించాలని ఏపిసిబి పరిశ్రమలు, నీటిపారుదల శాఖల అధికారులనుకలెక్టర్ ఆదేశించారు. సులభతర వాణిజ్య విధానం కింద సింగల్ డెస్క్ పోర్టల్ నందు 2022 జనవరి నుండి అక్టోబర్ 31, వరకు వివిధ శాఖల నుండి పొందిన సేవల మీద దరఖాస్తుదారులను సర్వేను పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి జి.నాగరాజ రావు, ఎల్డీఎం నాగరాజా రెడ్డి, డిసిఐఎఫ్ కేశవులు, ఎఫ్‌ఎపిసిసిఐ శేషాంజనేయులు, ఏపిఐఐసి జెడ్ఎం.వరప్రసాద్ ఏపిఎస్ఎఫ్‌సి బ్రాంచ్ మేనేజర్ రుద్రయ్య పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులది కీలక పాత్ర

వహించాలని తెలిపారు. అనంతరం రికార్డులు పరిశీలించి ఎప్పటికప్పుడు కంప్యూటర్లో నమోదు చేయాల్సిన అంశాలను వెంటనే అప్లోడ్ చేయాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బుచ్చయ్య గారి పల్లి గ్రామ సమీపంలో చేపడుతున్న నిర్మాణాలను పరిశీలించి కాలనీలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఇళ్ల నిర్మాణం పూర్తి అయిన వాటికి పది రోజులు లోపల విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. నాడు నేడు పనులలో భాగంగా పనులు పరిశీలిస్తూ జిల్లా శిక్షణ విద్య కేంద్రానికి అనంతపురం పేరు ఉండడంతో అధికారులపై ఆసహనం వ్యక్తం చేశారు. వెంటనే సత్యసాయి జిల్లాగా పేరు మార్చాలని ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కేంద్రాలయంలో పాఠ్య పుస్తకాలను జగనన్న విద్యా దీవెన కిట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో భాగ్య రేఖ , ఎంపీడీవో శ్రీనివాసులు , సర్పంచులు రూప, భాస్కర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి సతీష్ బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాల విద్యార్థికి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు

ప్రజాశక్తి-హిందూపురం

10వ తరగతి పరీక్షా ఫలితాల్లో పటణంలోని నారాయణ పాఠశాలకు చెందిన విద్యార్థి ప్రియంవద రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు, అద్విక్ రెండవ ర్యాంకు సాధించినట్లు పాఠశాల ఎజిఎం రమేష్ బాబు తెలిపారు. హిందూపురం నారాయణ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మంచి మార్కులు సాధించారన్నారు. ఇందులో 600 మార్కులకు గాను 597 మార్కులు సాధించిన ప్రియంవద మొదటి ర్యాంకు సాధించగా అద్విక్ 596 మార్కులు సాధించి రెండవ ర్యాంకు దక్కించుకున్నారన్నారు. వీరితో పాటు సాయి అభిజ్ఞ 594, మదీహా నిషాత్ 591 మార్కులు సాధించారన్నారు. 27 మంది విద్యార్థులు 550 మార్కులకు పైగా, 62 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కో ఆర్డినేటర్ ప్రేమ్ సాగర్, ఆర్ఐ గురు ప్రసాద్, ప్రిన్సిపల్స్ రాజేష్, శివకుమార్, ఎజిఎం కేశవరెడ్డి, ఎఒలు ముత్యాలు, నవీన్, అకాడమిక్ డీన్ పరమేష్ అభినందించారు.

ప్రియంవద

పదిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల హవా

ప్రజాశక్తి - కదిరి టౌన్

శనివారం విడుదలైన పది ఫలితాలలో కదిరి మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తమ హవా కొనసాగించారు. కదిరి బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని ఎం హతీఫా 586 మార్కులు సాధించింది. ఆ పాఠశాలలో 342 మంది విద్యార్థులకు 207 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ హైస్కూల్లో 147 మంది విద్యార్థులకు గాను 72 మంది ఉత్తీర్ణత సాధించారు. అందులో ఎస్ సుఫియన్ 558 మార్కులు సాధించారు. కుటాగుల మున్సిపల్ హై స్కూల్ లో 90 మంది విద్యార్థులకు గా 43 మంది ఉత్తీర్ణులయ్యారు. అందులో ఎం పూజిత 557 మార్కులు సాధించింది. కదిరి మున్సిపల్ వీవర్స్ కాలనీ హై స్కూల్లో 134 మంది విద్యార్థులకు గాను 80 మంది ఉత్తీర్ణత సాధించారు. అందులో పి మనోజ్ కుమార్ 535 మార్కులు సాధించారు. మున్సిపల్ ఉర్దూ స్కూల్ లో 35 మందికి గాను 33 మంది పాస్ కాగా అందులో ఆర్షియ 554 మార్కులు సాధించింది. కదిరి కేజీబీవీలో 32 మంది విద్యార్థులకు 25 మంది ఉత్తీర్ణులు కాగా అందులో రజిత 526 మార్కులు సాధించింది. కదిరి రూరల్ మండలం కాలసముద్రం గురుకుల పాఠశాల 75 మంది విద్యార్థులకు 65 మంది ఉత్తీర్ణత కాగా అందులో భరత సింహ 553 మార్కులు సాధించాడు. పట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న రామ్ చరణ్ తేజ్ 547 మార్కులు సాధించాడు.కదిరి మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో 1080 మంది విద్యార్థులు చదవగా 652 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కదిరి మండల విద్యాధికారి చెన్నకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

హతీఫా(586)

సమీర్ (537)

ముస్కాన్ (523)

పదిలో మెరిసిన రినౌల్డ్ విద్యార్థులు

ప్రజాశక్తి-హిందూపురం

10వ తరగతి పరీక్షా ఫలితాల్లో పట్టణంలోని రినౌల్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ముస్తఫా అలీఖాన్, ప్రిన్సిపల్ బీబీజాన్ తెలిపారు. సమీర్ 537, ముస్కాన్ 523 మార్కులు సాధించారన్నారు. మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు

ప్రజాశక్తి-హిందూపురం

సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలను సాధిస్తున్న ఏకైక విద్యాసంస్థ అల్ అమీన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ అని ఆ పాఠశాల కరస్పాండెంట్ రియాజ్ పేర్కొన్నారు. పది ఫలితాల్లో తమ పాఠశాలకు చెందిన జైభ ఖానం 513, భరీరా హైమాన్ 482 మార్కులు సాధించారన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను హెచ్ఎం న్యామతున్నీసా, ఉపాధ్యాయులు అభినందించారు.

జైభ ఖానం

భరీరా హైమాన్

'పురం'లో 61 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-హిందూపురం

ప్రభుత్వం పురపాలక, జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు కార్యక్రమంతో ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాల తగ్గట్టు వసతులు ఏర్పాటు చేస్తున్నారు. అయితే 10 ఫలితాల్లో చూస్తే 70శాతం కూడా రాలేదు. శనివారం ప్రభుత్వం విడుదల చేసిన 10 ఫలితాల్లో హిందూపురం పురపాలక సంఘంలో పద్మశ్రీ కల్లూరు సుబ్బరావు ఓరియంటల్ స్కూల్ 65 శాతం ఫలితాలు సాధించగా సాయి సూర్య అనే విద్యార్థి 540 మార్కులు సాధించారు, అదే విధంగా నేతాజి స్కూల్లో 11 శాతం ఫలితాలు రాగా సుమతి 553 మార్కులు సాధించింది. ఆజీజియా పాఠశాలలో 32శాతం ఫలితాలు రాగా ఇష్రత్ 508 మార్కులు సాధించింది. చరిత్ర కలిగిన ఎంజిఎం పాఠశాలలో 23 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత కాగా తేజశ్విని 507 మార్కులు సాధించింది. పురపాలక సంఘంలో మంచి ఉత్తీర్ణత సాదించిన విద్యార్థులను మున్సిపల్ చైర్పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్లు జబివుల్లా, బలరామిరెడ్డి, కమిషనర్ ప్రమోద్ కుమార్ అభినందించారు.

ఇష్రత్

సానియా

ఫైజా రఫీక్

పది ఫలితాల్లో బాలికలదే హవా

ప్రజాశక్తి - బుక్కపట్నం

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తమ సత్తా చాటారు. మండల వ్యాప్తంగా 448 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 215 మంది ఉత్తీర్ణులు అయ్యారని ఎంఇఒ గోపాల్ నాయక్ తెలిపారు. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని నికిత 574 మార్కులతో మండల టాపర్గా నిలువగా, రెండవ స్థానంలో అప్సన్న 564, ఎంజిబి స్కూల్ విద్యార్థిని గౌతమి 558 మార్కులతో మూడో స్థానంలో నిలిచింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

వేణు విద్యావిహార్లో అత్యుత్తమ ఫలితాలు

ప్రజాశక్తి-హిందూపురం

10వ తరగతి పరీక్షా ఫలితాలలో స్థానిక వేణు విద్యా విహార్లో 71 శాతం ఫలితాలు వచ్చినట్లు కరస్పాండెంట్ వేణుగోపాల్ తెలిపారు. తమ పాఠశాలకు చెందిన సమరీన్ 512 మార్కులు సాదించారన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వేణుగోపాల్తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

సమరీన్

షిర్డీసాయి హైస్కూల్లో వందశాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి బత్తలపల్లి

పదవతరగతి ఫలితాలలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు నిరాశపరిచారు. ప్రైవేటు పాఠశాలల్లో షిర్డిసాయి హైస్కూల్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఓ విద్యార్థి మండల టాపర్గా నిలిచారు. షిర్డీసాయి హైస్కూల్ విద్యార్థి బి. దేవేంద్ర 576 మార్కులతో టాపర్గా నిలవగా, విజ్ఞానభారతి హైస్కూల్ విద్యార్థిని వి. నిరీషా 572 మార్కులు, మాల్యవంతం ఉన్నత పాఠశాల విద్యార్థిని సంధ్య 571 మార్కులు సాధించారు. శ్రీ జ్యోతి హైస్కూల్ విద్యార్థిని సాధియా 565 మార్కులు, బత్తలపల్లి బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని అనూష 565 మార్కులు సాధించారు.

పది ఫలితాల్లో గురుకులం టాప్

చిలమత్తూరు : పది పరీక్షా ఫలితాల్లో మండల టాపర్, రెండు, మూడు స్థానాలను టేకులోడు గురుకుల పాఠశాల విద్యార్థులు స్థానం సాదించారు. మండల వ్యాప్తంగా 8 ప్రభుత్వ,ఒక ప్రయివేటు పాఠశాల ఉండగా మొత్తం తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో 531 మంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో 332 మంది పాసై 62.5 శాతం ఉత్తీర్ణత సాధించారని ఇన్ఛార్జి ఎంఇఒ నాగరాజు నాయక్ తెలిపారు. అయితే మండల స్థాయిలో మొదటి స్థానంలో టేకులోడు గురుకుల పాఠశాల విద్యార్థిని గంగోత్రి 586 ,ద్వితీయ స్థానం త్రిష 581, తృతీయ స్థానం ఎం రేఖ 571 సాధించారని వెల్లడించారు.

సత్తా చాటిన సూర్యా విద్యానికేతన్ విద్యార్థులు

ప్రజాశక్తి - పరిగి

పదవ తరగతి ఫలితాల్లో మడకశిర సూర్య విద్యా నికేతన్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మండల టపర్లుగా నిలిచారు. రంగస్వామి 588, వర్షిని 577, సాయి స్వర్ణలత 570 ఉత్తమ మార్కులను సాధించినట్లు పాఠశాల నిర్వాహకులు మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. పాఠశాలలో ఇలాంటి ఫలితాలు రావడం తమ పాఠశాల కీర్తి ప్రతిష్టలు ఇనుమడింపజేశాయని చెప్పారు. గత 15 సంవత్సరాలుగా మెరుగైన ఫలితాలతో మండలంలో ముందున్నామని పోటీ ప్రపంచంలో పోటీకి అనుగుణంగా విద్యాబోధన అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించారు.

రంగస్వామి

వర్షిణి

'పది'లో మెరిసిన ఆణిముత్యం

ప్రజాశక్తి - ముదిగుబ్బ రూరల్

పది ఫలితాల్లో సాధారణ కుటుంబానికి చెందిన విద్యార్థిని తన ప్రతిభ కనపర్చింది. వార్డు వాలంటీరు పవిత్ర, నాగార్జున దంపతుల కుమార్తె విష్ణుసహస్ర ప్రభుత్వ పాఠశాలలో చదువుతోంది. పదోతరగతి ఫలితాల్లో ఈ విద్యార్థిని 581 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచింది. ఈమె సాధించిన ప్రతిభను చూసి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

మండల టాపర్ టి.జ్యోతి శ్రీ

గాండ్లపెంట : పదవ తరగతి ఫలితాల్లో స్థానిక మండల పరిషత్ పాఠశాలకు చెందిన టి. జ్యోతిశ్రీ మండల టాపర్గా నిలిచిందని ఆపాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు తెలిపారు. జ్యోతిశ్రీ 572 మార్కులు సాధించినట్లు ఆయన చెప్పారు. పాఠశాలలో 147 మంది విద్యార్థులకు గాను 85 మంది ఉత్తీర్ణులయ్యారని ఆయన వివరించారు.

వేసవి విజ్ఞాన శిబిరాల పోస్టర్లు విడుదల

ప్రజాశక్తి-గుత్తి

వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ చిట్రా శ్రీనివాసులు కోరారు. ఈమేరకు శనివారం స్థానిక కార్యాలయంలో ఇందుకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ దాదాపు 35 రోజులు పాటు నిర్వహించనున్న వేసవి విజ్ఞాన శిబిరాలను చిన్నారులు, యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో కథలో చిత్రలేఖనం పాటలు తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి, ఆర్ఎస్ శాఖ గ్రంథాలయ అధికారులు రామాంజనేయులు, వేణుగోపాల్ రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లు విడుదల చేస్తున్న ఎంపిడిఒ

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కొత్తచెరువు

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండల పరిధిలోని కేసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యధికంగా 82.98 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ వెంకటరమణా నాయక్ తెలిపారు ఈ పాఠశాలలో 47 మంది పరీక్షలు రాయగా 39 మంది ఉత్తీర్ణులు అయ్యారన్నారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కొత్తచెరువు 71 మంది పరీక్షలు రాయగా 42 మంది ఉత్తీర్ణత సాధించారు. శాంతినికేతన్ ప్రైవేటు పాఠశాలలో 20 మంది పరీక్షలు రాయగా 20 మంది ఉత్తీర్ణత సాధించినట్టు ఆ పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఇందులో చరితన్ 571 మార్కులు సాధించినట్లు చెప్పారు. మండల వ్యాప్తంగా 397 మంది పరీక్షలు రాయగా 225 మంది ఉత్తీర్ణత సాధించారు.

స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు రెన్యువల్ చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-పుట్లూరు

వడ్డీ మాత్రమే కట్టించుకుని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పెంచి రుణాలు రెన్యువల్ చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు మండలంలోని ఏ.కొండాపురం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్‌కి శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో వ్యవసాయం మీద ఆధారపడి చాలామంది రైతులు జీవనం కొనసాగిస్తున్నారన్నారు. వారిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, చిన్న, సన్నకారు రైతులు అత్యధికంగా ఉన్నారన్నారు. వారందరూ అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు తీవ్రంగా నష్టపోయారన్నారు. దీంతో కనీసం పెట్టుబడికూడా రాని పరిస్థితులు ఉన్నాయన్నారు. కావున ఉన్నతాధికారులు స్పందించి రైతుల క్రాప్‌లోన్ విషయంలో అసలు, వడ్డీ కట్టాలంటే ఇబ్బంది పడతారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సూరి, వెంకటచౌదరి,తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు మేనేజర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఎం నాయకులు

త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలి

ప్రజాశక్తి-గార్లదిన్నె

జగనన్న కాలనీల్లో త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు కృషి చేయాలని తహశీల్దార్ ఉషారాణి సూచించారు. హౌసింగ్ డే సందర్భంగా శనివారం మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామంలో ఉన్న జగనన్న లేఅవుట్ కాలనీని ఎంపిడిఒ విజయభాస్కర్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణం కోసం ఆర్థిక ఇబ్బందులు ఉన్నట్లయితే మహిళా సంఘాల ద్వారా లోను తీసుకునే అవకాశం ఉందన్నారు. ఒకవేళ పునాదుల వేయకుండా ఉంటే పట్టాలు రద్దు చేసి వేరొకరికి కేటాయిస్తామని హెచ్చరించారు. వీలైనంత తొందరగా పునాదుల నిర్మాణం చేపట్టి ఇల్లు నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు.

ఉరవకొండ : జగనన్న లే అవుట్లలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపిపికరణం పుష్పావతి భీమ్‌రెడ్డి సూచించారు. శనివారం విడపనకల్లు మండలం గడేకల్ గ్రామంలో ఉన్న జగనన్న లేఔట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఇంకా పునాదులు వేసుకోని లబ్ధిదారులు ఎవరైనా ఉంటే వెంటనే వేసుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి లబ్ధిదారుడూ ఇళ్లను నిర్మించుకుని సొంతింటి కలను నెరవేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కరణం భీమిరెడ్డి, హౌసింగ్ డిఇ హనుమప్ప, ఏఇ అనిల్‌కుమార్, ఆర్డబ్ల్యుఎస్ ఇంజనీర్ ధనంజయ్య, సర్పంచి సుశీలా ఉమాశంకర్, ఎంపిటిసి ఓబులేష్, పంచాయతీ సెక్రటరీ సోమయ్య, శిల్ప, ఉప సర్పంచి రాము, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నెలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న తహశీల్దార్ ఉషారాణి, తదితరులు

టెన్త్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం

పుట్లూరు : మార్కులు తక్కువ వచ్చాయని మనస్థాపం చెందిన పదవ తరగతి విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మండల పరిధిలోని ఓబుళాపురం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఓబుళాపురం గ్రామానికి చెందిన గొల్ల శివకుమార్ తాడిపత్రిలోని ఓ ప్రయివేటు పాఠశాలలో పదవ తరగతి చదివాడు. ఈనేపథ్యంలో శనివారం వెలువడిన ఫలితాల్లో 600 మార్కులకు 460 వచ్చాయి. దీంతో మార్కులు తక్కువగా వచ్చాయని మనస్థాపం చెంది తోటలోకి వెళ్లి పురుగుల మందు తాగాడు గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించినట్లు తెలిపారు.

పేదల అభ్యున్నతికి కృషి : ఎమ్మెల్యే వైవిఆర్

ప్రజాశక్తి-గుత్తి

పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని మార్కెట్ యార్డులో రెండో విడత 255 మంది పేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ముఖ్యంగా పేదలందరికీ నివేశన స్థలాలు, పక్కా గృహాలు నిర్మించేందుకు ఎనలేని కృషి చేస్తున్నట్లు తెలిపారు. అంతేగాకుండా గడప గడపకూ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ డి.వన్నూరుబీ, ఎంపిపి జి.విశాలాక్షి, వైస్ ఛైర్‌పర్సన్ బి.వరలక్ష్మి, మార్కెట్ యార్డ్ ఛైర్‌పర్సన్ సునీలయాదవ్, ఆర్డీవో రవీంద్ర, తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, కమిషనర్ జి.శ్రీనివాసులు, ఎంపిడిఒ చిత్రా శ్రీనివాసులు, ఆర్ఐ సందీప్, వైసిపి సీనియర్ నాయకులు బి.శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ, మండల కన్వీనర్లు డి. హుస్సేన్ పీరా, జి.గోవర్ధన్ రెడ్డి, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణుని ఆలయానికి రూ.లక్ష విరాళం

మండలంలోని కొత్తపేట గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణుని ఆలయానికి ఎమ్మెల్యే రూ.లక్ష విరాళం అందజేశారు. 2019 ఎన్నికల సమయంలో శ్రీకృష్ణుని ఆలయ నిర్మాణానికి విరాళం ఇస్తామని యాదవ సంక్షేమ సంఘానికి హామీ ఇచ్చారు. హామీ మేరకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంక్షేమ సంఘం నాయకులు ఓబయ్య యాదవ్, ఎన్సి.రంగయ్య, రామచంద్ర యాదవ్, మోడే శ్రీనివాస్ యాదవ్, ప్రవీణ్ కుమార్ యాదవ్, మల్లయ్య యాదవ్, ఎస్.రాము యాదవ్, రంగా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

In the Court of the IInd Addl. Junior Civil Judge, Anantapuramu
O.S. No. 1295/2019

Between:-
State Bank of India, PBB, Anantapuramu ...Plaintiff
and
1. Golusula Samburaju
2. Dhanavath Sudhakar ...Defendants

Notice to Defendant No. 1 and 2

D1: Golusula Samburaju S/o. G. Karraiah, Employee, 14th Betaliam, P.C. No. 939, Andhra Pradesh Special Police, A.P. Police Training College, Anantapuramu
D2: Dhanavath Sudhakar S/o. Boxam, Employee, 14th Betalian P.C. No. 938, Andhra Pradesh Special Police A.P. Police Training College, Anantapuramu

[illegible] 18-07-2023వ తేది ఉదయం 10-30 [illegible]

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
ఎ. సురేష్ కుమార్,
వాదివరం వకీలు, అనంతపురము.

In the Court of the Hon'ble prl. Junior Civil Judge, ANANTAPURAMU.
I.A. No.: 246/2022 in O.S. No: 1337/2019

Between:-
Smt. C. Susheelamma ...Petitioner / Plaintiff
and
G. Venkataramana and Others ...Respondents / Defendants

Notice to Respondent No. : 3

R3
G. Sreenivasulu S/o. Late G.Sunkanna, Residing at D/No. 2/27, Old Kallur, Kalluru (R.S) Garladinne Mandal, Anantapuramu Dist.

[illegible] 11-05-2023 [illegible] 10:30 [illegible]

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
L.K. సుధీంద్రనాథ్,
అడ్వకేటు, అనంతపురము

In the Court of the Prl. Junior Civil Judge, Anantapuramu
I.A. No.: 824/2023 in O.S. No: 398/2022

Between:-
Boram Venkataramana ...Petitioner / Plaintiff
and
Bodapati Anjineyulu (Died by his L.Rs)
1. Bodapati Lakshmidevi
2. Bodapati Seetaramudu ...Respondents / Defendants

Notice to Respondents No. 1 and 2

R1 : Bodapati Lakshmi Devi W/o. Late B. Anjineyulu
R2 : Bodapati Seetharamudu S/o. Late B. Anjineyulu
Both are R/at D/No. 1-956, Teachers Colony, Rudrampeta Bypass, Anantapuramu Town.

[illegible] 11-05-2023 [illegible] 10:30 [illegible]

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
B. Anand Kumar
Advocate, Anantapuramu
Cell: 9441180868

In the Court of the II Additional Senior Civil Judge Cum, MACT-XI at BALLARI
M.V.C. No. 392/2022

Between:-
Kum. Y. Haritha ...Petitioner
And
Prathap Reddy.P and others ...Respondents

Notice to the Respondent No.2

To,
Syed Jeelani S/o. Syed Nale Ali, Aged about 49 years, Owner of Bus Bearing Reg. No. AP-39/TU-0786, R/o. 1-2-233-1, Kumbriguuda Street, Rayadurga, Anantapur District 515 865.

Whereas the above named petitioner has filed the above petition against you for compensation under section 166 of IMV Act. Therefore, you are hereby, directed to appear in this Court in person or by a Pleader duly instructed on 31st day of May 2023 at 11.00 A.M. before this Court to answer the claim in your defense and also, to produce on the said day all the document in your possession and to file the written statement with in 30 days, failing which the suit will be heard and determined ex-parte.

Given under my hand and seal of the Court on this 28th day of April, 2023.

By order of the Court
B. JAGANNATHA
Advocate for the petitioner

In the Court of the Ist Addl. Junior Civil Judge, Anantapuramu
I.A. No. 318/2021 in O.S.No. 1330/2021

Between:-
Smt. G Santhi ...Petitioner / Plaintiff
and
K. Ramesh Babu ...Respondent / Defendant

Notice to Respondent

To,
K. Ramesh Babu S/o. K. Sadasiva Murthy, R/at D/No. 6-2-826, Ramanagar Extention, Near Sri Venkateswara Swamy Temple, Anantapuramu.

[illegible] 10.05.2023 [illegible] 10-30 [illegible]

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
R. Yerriswamy
R. Ravichandra, Advocates,
Anatapuramu

In the Court of the Prl. District Judge, Anantapuramu.

(In the Matter of Appointment of Guardian to Kum. H.Mumtaj D/o. Late H. Jainabee (W/o. Late H. Fakruddin) died on 14-01-2006. for payment of Family Pension to Epperi Riyaz Ahamed on behalf of Lunatic H. Mumtaz, Mentally detarded daughter of Late H. Fakruddin aged about 52 years, residing at D/No. 8/348, Singh Street, Gulzarpet, Anantapuramu

G.O.P. No. 23/2023

Between:-
Epperi Riyaz Ahmed S/o. Epperi Mohammad Jaffar Sahib R/o D.No. 8-348, Singh Street Court Road, Near Prasanthi Nursing Home, Gulzarpet, Anantapuramu ...Petitioner
and
Nill ...Respondent

ప్రకటన

[illegible] 10-06-2023 [illegible] 10.30 [illegible]

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
S. Mohammed Ilyas, B.L. M.B.A
Advocate, Anantapuramu Cell: 7386790586

In the Court of the IIIrd Addl. Junior Civil Judge, (Excise Court), Anantapuramu
O.S. No. 95/2020

Between:-
Dupakuntla Nagendra Babu ... Plaintiff
and
Dupakuntla Ramaleelamma and Another ... Defendants

Notice to Defendant No. 1 and 2

D1 Dupakuntla Ramaleelamma W/o. Late D. Subramanyam Residing at D/No. 1/295, Dwaraka Nagar, Anantapuramu
D2 M. Ramadevi W/o. M. Padmanabham, Residing at D/No. 1352, Main Road, Pulivendula Town and Mandal., YSR Kadapa Dist.

[illegible] 27-06-2023 [illegible] 10.30 [illegible]

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
G. Srikanth, Advocate,
Anatapuramu, Cell: 9440204163

In the Court of the VIIth Addl. District Judge, Family Court, ANANTAPURAMU.
O.S. No. 58/2022

Between:-
Eggula Sreenivasulu ... Plaintiff
and
V. Nirmala Devi, and Others ... Defendants

Notice to Defendant No.-10

D10 Challa Sailaja W/o. Challa Venkateswara Rao, Resident of D/No. 6/4/739, Venkatarao Nagar, Anantapuramu.

[illegible] 11-05-2023 [illegible] 10-30 [illegible]

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
D. Shyam Sundar,
K. Mohan Rao, Advocates,
Anatapuramu, Cell: 9440258700

ప్రతిభ కనబరిచిన విద్యార్థినులతో సెయింట్ అగస్టీన్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ కాస్పరస్

వందశాతం ఫలితాలు సాధించిన 'సెయింట్ అగస్టీన్'

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని రామచంద్రనగర్‌లో ఉన్న సెయింట్ అగస్టీన్ పాఠశాలలో వందశాతం ఫలితాలు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ కాస్పరస్ తెలిపారు. పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ఆలియా కౌసర్ 591 మార్కులతో నగరంలోనే 4వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. అంతేగాకుండా పాఠశాలలో వందశాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. వీటితోపాటు 60 శాతం విద్యార్థులకు 500కు పైబడి మార్కులు రావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ ఫలితాల వెనుక ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల కృషి ఎంతగానో ఉందన్నారు.

నార్పల మండల టాపర్‌గా వంశీకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-నార్పల

వంశీకృష్ణారెడ్డి 583

గుమ్మడం శ్రీచైత్ర 580

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని కేశేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి వంశీకృష్ణారెడ్డి 583 మార్కులతో మండల టాపర్‌గా నిలిచినట్లు ఎంఇఒ కృష్ణయ్య తెలిపారు. అలాగే మండల కేంద్రానికి చెందిన గుమ్మడం శ్రీచైత్ర 580 సాధించి రెండో స్థానంలో నిలిచినట్లు తెలిపారు. 543 మార్కులతో తరుణ్‌సాయి మూడోస్థానంలో నిలిచాడు.కాగా మండల వ్యాప్తంగా 566 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవ్వగా 367 మంది ఉత్తీర్ణత సాధించి 65 శాతం ఫలితాలు వచ్చినట్లు తెలిపారు. అలాగే బాలికల పాఠశాలలో 74 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ పాఠశాలలో 567 మార్కులతో సరియు, పావని సాధించినట్లు తెలిపారు. అలాగే కస్తూరిబా పాఠశాలలో 69 శాతం ఉత్తీర్ణత సాధించగా 557 మార్కులతో పల్లవి ప్రథమ స్థానంలో నిలిచింది. గురుకుల పాఠశాలలో 89 శాతం సాధించగా 583 మార్కులతో మధుసూదన్ ప్రథమ స్థానంలో నిలిచాడు. అలాగే ప్రభుత్వ గుర్తింపు పొందిన ఎల్ఎస్ఆర్‌డబ్ల్యు పాఠశాలలో 88 శాతం ఉత్తీర్ణత సాధించి 544 మార్కులతో సిద్ధు ప్రథమ స్థానంలో నిలిచాడు. సరస్వతీ విద్యా మందిరంలో 80 శాతం ఉత్తీర్ణత రాగా 574 మార్కులతో సుశాంత్‌రెడ్డి ప్రథమ స్థానంలో నిలిచాడు. నేతాజీ పాఠశాల 78 శాతం ఉత్తీర్ణత సాధించగా 570 మార్కులతో మాధవి స్థానంలో నిలిచినట్లు తెలిపారు.

'అనంత విద్యానికేతన్' ప్రభంజనం

584 మార్కులతో టాపర్‌గా నిలిచిన దీపిక

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రం సమీపంలో ఉన్న అనంత విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న దీపిక 584, హాసినీ 583 మార్కులు సాధించి మండల మొదటి, రెండవ టాపర్లుగా నిలిచారు. కాగా మండలవ్యాప్తంగా 836 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 529 మంది ఉత్తీర్ణులై 68.68 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ గురుప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని హైస్కూల్‌లో విద్యనభ్యసించిన 411 మంది ఫస్ట్‌క్లాస్‌లో, 90 మంది సెకెండ్ క్లాస్‌లో, 20 మంది థర్డ్ క్లాస్‌లో పాసైనట్లు తెలిపారు. అలాగే ఏపీడబ్ల్యూ రెసిడెన్షియల్ పాఠశాలలో 77కు 64 మంది, కేజీబీవీలో 43 మందికి 26 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

'శ్రీ చైతన్య' విజయదుందుభి

ప్రజాశక్తి అనంతపురం

టెన్త్‌లో ప్రతిభ కనబరిచిన శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న శ్రీచైతన్య పాఠశాల యాజమాన్యం

పదో తరగతి ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థులు జిల్లాలోనే అత్యధిక మార్కులు సాధించి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు శ్రీ చైతన్య విద్యాసంస్థల ఎజిఎం సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక కమ్మభవన్ సమీపంలోని శ్రీ చైతన్య సిఅండ్ఎం బ్యాచ్ క్యాంపస్‌లో అభినందన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని పాఠశాలలకు సంబంధించి 600 విద్యార్థులు పరీక్షలు రాయగా 34 మంది 590 మార్కులకు పైగా సాధించినట్లు తెలిపారు. వీరిలో 21 మంది అంటే 62 శాతం శ్రీచైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థులకు కావడం హర్షణీయమన్నారు. 5వ బ్రాంచ్‌కు చెందిన టీ హన్సిక, కె.సంజన 594 మార్కులతో మొదటిస్థానం కైవసం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే కమ్మ భవన్ సమీపంలోని అనంతపురం 6వ బ్రాంచికు చెందిన మెర్సీ గ్లాండి, అనంతపురం 8వ బ్రాంచ్‌కు చెందిన విశాల్ 593 మార్కులతో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు తెలిపారు. అనంతపురం 1, 5వ బ్రాంచ్‌కి చెందిన దీపిక, చరితారెడ్డి, నేహా అనే విద్యార్థులు 592 మార్కులతో తతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారన్నారు. గోకుల్ సంజయ్‌రెడ్డి, కె.మానస, సాయి అశ్విక, అక్షిత, నవ్య, సాయిస్మృత అనే విద్యార్థులు 591 మార్కులు, దీప్తి, యశ్వంత్, నిపుణశ్రీ, రోహిత్‌కుమార్, తరుణ్ తేజ,నిషితా రెడ్డి, హాసిని 590 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇంతటి ఘనవిజయం సాధించడానికి కారకులైన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కతజ్ఞతాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు విశ్వనాథ్, తభసుమ్, కలందర్, సమీనా ఖాన్, పర్వీన్ భాను, నేత్రావతి, శాంత, శ్రీదేవి, స్వరూప కోఆర్డినేటర్లు రాధాకృష్ణ, తిరుమలేష్, శ్రీనివాస్, డీన్లు శ్రీనివాస్‌రెడ్డి, సిరాజుద్దీన్, రిషిబాలా, అప్పలనాయుడు, రవికుమార్, అప్పాలరెడ్డి, ఎంఎస్ఎన్ సత్యనారాయణ, చంద్రమోహన్, గంగాధర్, చంద్రమోహన్, అరుణ్ కిరణ్, సతీష్, ఓబిరెడ్డి, కరీముల్లా, దరియా వాలి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో 'వికాస్' ప్రభంజనం

ప్రజాశక్తి-అనంతపురం

జాస్మిన్ 576 | శివరాజు 573 | స్నేహజ 562

స్థానిక నవోదయ కాలనీ సర్కిల్‌లో ఉన్న వికాస్ మోడల్ స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో సత్తాచాటారు. పాఠశాలలకు చెందిన ఎస్.జాస్మిన్ 576 (మార్కులు), శివరాజు 573, స్నేహజా 562, జాన్ సాల్మన్ 552, చరణ్ 547, సుమంత్ 539, గీతాంజలి 532, సాంబశివ 522, హర్షిణి 58, గురుసాయి 58, శివప్రసాద్ 504 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. పాఠశాలలో 28 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 11 మంది 500 మార్కులకుపైగా మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎస్ఎ జలీల్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పద్మప్రియ అభినందించారు.

'బృహస్పతి' విజయకేతనం

ప్రజాశక్తి-అనంతపురం

గురుచరణ్ 556 | రాఫియా తస్లీవ్ 556 | జ్యోతిప్రకాష్ 553

నగరంలోని సంగమేష్ నగర్‌లో ఉన్న బృహస్పతి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో విజయ కేతనం ఎగురవేశారు. పాఠశాలకు చెందిన కె.గురుచరణ్ 556 (మార్కులు), టి.ఎస్.రాఫియా తస్లీవ్ 556, ఎం.జ్యోతి ప్రకాష్ 553, టి.డి.సాయి వైష్ణవి 549, వై.సాయి మౌనిక 544, బి.భవానీ 529, ఎం.భావన 503 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచినట్లు కరస్పాండెంట్ రవిశంకర్‌ప్రసాద్ తెలిపారు. వీరితోపాటు 500 మార్కులకు పైన 20 మందిలో 8 మంది సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులకు అభినందనలు తెలిపారు.

నవభారత్ విద్యార్థులు జయభేరి

ప్రజాశక్తి-అనంతపురం

అత్యున్నత మార్కులు సాధించిన నవభారత్ పాఠశాల విద్యార్థులు

పదో తరగ తి ఫలితాల్లో స్థానిక ఆజాద్ నగర్ లోని నవభారత్ పాఠశాల విద్యార్థులు జయభేరి మోగించారు. ఎం.భవిత అత్యధికంగా 578, మార్కులు సాధించింది. అలాగే ప్రమోద్ 577, విజయశ్రీ 576, గౌతమి, దుర్గాప్రసాద్ 576 మార్కులు సాధించారు. అలాగే 500పైన 17 మంది ఉత్తీర్ణత సాధించినట్లు కరస్పాండెంట్ నిట్టూరు శశిభూషణ్, ప్రధానోపాధ్యాయురాలు నిట్టూరు కృష్ణవేణి తెలిపారు. ఇంతటి అసాధారణ ఫలితాలు సాధించిన విద్యార్థులు, ఉపాధ్యాయ బృందాన్ని ఆభినందించారు.

టెన్త్ ఫలితాల్లో రావూస్ ప్రభంజనం

ప్రజాశక్తి-అనంతపురం

సి.నాగప్రణీత్ 578 | జి.హేమలత 577 | బి.విశాల్ 575

స్థానిక ఓబుళదేవనగర్‌లోని రావూస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాలు ప్రభంజనం సృష్టించినట్లు కరస్పాండెంట్ ఎస్.మాధవరావు తెలిపారు. పాఠశాలలో 500 మార్కులకుపైబడి 26 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. వీరితో సి.నాగప్రణీత్ 578, జి.హేమలత 577, బి.విశాల్ 575, వి.జాహ్నవి 571, కె.హావిసుకుమార్‌రెడ్డి 564, టి.దివ్యశ్రీ 561 మార్కులు సాధించి టాపర్స్ నిలిచారన్నారు. అలాగే మొదటి శ్రేణిలో 26, ద్వితీయ శ్రేణిలో ఆరుగురు పాసైనట్లు తెలిపారు.

మోక్షిత్ స్కూల్ విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-అనంతపురం

షహనాజ్ 560 | బి.నిర్మలాజ్యోతి 549 | ఉషేశ్వరి 541

స్థానిక విన్సెంట్ ఫెర్రర్ నగర్‌లోని మోక్షిత్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విజయ భేరి మోగించారు. ఈ ఫలితాల్లో ఎస్.షహనాజ్ 560, బి.నిర్మలజ్యోతి 549, బి.ఉషేశ్వరీ 541, బి.కావ్య 540, జె.కోమలత 519, ఎస్.శ్రావణ్‌కుమార్ 517, జి.ఈశ్వర్‌ప్రసాద్‌రెడ్డి 516, కె.దుర్గా భవానీ 504 మార్కులు సాధించారు. పాఠశాలలో 85 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కె.సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.లక్ష్మీ సుబ్బారెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

'సాయివిజ్ఞాన్' విజయభేరి

ప్రజాశక్తి-అనంతపురం

హేమసుధ 551 | సల్మాన్ అవేజ్ 549 | ధనలక్ష్మి 530

3వ రోడ్డులోని సాయి విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ముందంజలో నిలిచారు. పాఠశాలకు చెందిన హేమ సుధా 551, సల్మాన్ అవేజ్ 549, ధనలక్ష్మి 530, మహబూబ్‌బాషా 530, దివ్య 527, అనూష 526, ఆదర్శరెడ్డి, 516, మహబూబ్‌బాషా 53, మార్కులు సాధించారు. 35 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. దీంతో పాఠశాల కరస్పాండెంట్ డైరెక్టర్లు ఎంపీ శ్రీనివాసులు కరుణాకర్‌బాబు, ప్రిన్సిపల్ లావణ్య రామ్ విద్యార్థులను అభినందించారు.

విజయకేతనం చూపుతున్న సాయివిజ్ఞాన్ విద్యార్థులు, సిబ్బంది

వాల్మీకి పాఠశాల విద్యార్థుల విజయఢంకా

ప్రజాశక్తి - కదిరి టౌన్

10వ తరగతి ఫలితాల్లో కదిరి పట్టణంలోని వాల్మీకి విద్యాసంస్థ విద్యార్థులు విజయఢంకా మోగించారు. పాఠశాలలో మొత్తం 350 మంది విద్యార్థులు విద్యను అభ్యసించగా అందులో టీఎస్ తౌసిఫ్ 585, జి. యాసీన్ మిష్మ 584, ఎ. వైష్ణవి 580, ఎమ్మెస్ ఎంషాద్ 580 మార్కులు సాధించారు. 57 మంది విద్యార్థులు 550 మార్కులు, 147 మంది విద్యార్థులు 500 పైన మార్కులు సాధించారని పాఠశాలలో 98 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ మేరకు వాల్మీకి విద్యాసంస్థల అధినేతలు పవన్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ విద్యాసంస్థల విద్యార్థులు ఇంతటి ఘన విజయం సాధించినందుకు విద్యార్థులకు అధ్యాపకులకు అభినందనలు తెలిపారు.

పది ఫలితాల్లో 'పాంచజన్య' విజయకేతనం

హిందూపురం : పట్టణంలోని పాంచజన్య పాఠశాల విద్యార్థులు పది ఫలితాల్లో ప్రభంజనం సృష్టించినట్లు పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాపించినప్పటి నుంచి ఇప్పటి వరకు తమ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారన్నారు. కీర్తన 585, మోహిత్ నాయక్ 584, స్కంద 583, రూపా 577, నీహారిక 575, తనుషా, నాజ్‌నీన్‌లు 571 మార్కులు సాధించారన్నారు. 500 మార్కుల పైన 31 మంది విద్యార్థులు సాధించారన్నారు. పాఠశాలలో 145 మంది పరీక్షలకు హాజరు అయితే ఇందులో 122 మంది మంచి ఉత్తీర్ణత సాధించారన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల అధ్యక్షులు శ్రీనివాసులు, ట్రెజరర్ నందకుమార్, ప్రిన్సిపల్ గాయిత్రి, ఎ. భాస్కర్, పాఠశాల సూపరింటెండెంట్ విజయేంద్ర, ఎహెచ్ఎంలు షేక్ అబ్దుల్ రజాక్, సతీష్, శశికళతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

ఫలితాల్లో మంగళకర విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజుపల్లి మంగళకర విద్యాసంస్థలలో విద్యార్థులు పది పరీక్షలలో ప్రథమ స్థానం సాధించారు. పాఠశాలలో పదవ తరగతిలో 27 మంది విద్యార్థులు ఉండగా వారిలో 27 మంది ఉత్తీర్ణత సాధించారు. ఆర్ రాధిక అనే విద్యార్థిని 552 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది. అదేవిధంగా ఆర్ చందన సాయి 547, కె. యశ్వంత్ 529, వి.యశ్వంత్ 525 మార్కులు తో ఉత్తీర్ణత సాధించారు. పది పరీక్షలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మంగళకర విద్యాసంస్థల చైర్మన్ సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ ఆర్య ప్రకాష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బిందూజ ,అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ ఇంటర్, పదవ తరగతి ఉత్తీర్ణతలోకఈ ఏడాది మంగళకర విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరచారని అన్నారు. దీనికి కారణం పాఠశాలలో విద్యార్థుల క్రమశిక్షణతో పాటు ఉపాధ్యాయుల చక్కటి విద్యా బోధన అని అన్నారు.

'ఆల్ హిలాల్'లో అసాధారణ ఫలితాలు

ప్రజాశక్తి-హిందూపురం

సాధారణ విద్యార్థులచే అసాధారణ ఫలితాలను సాధిస్తున్న ఏకైనక విద్యా సంస్థ ఆల్ హిలాల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ అని పాఠశాల హెచ్ఎం అక్బర్ షరీఫ్ పేర్కొన్నారు. తమ పాఠశాలకు చెందిన షీమ సాదియా 527, ఉమ్మె హైమాన్ ఖానం 464, సఫ్రీన్ 451, సాదియా 423, అతీయా 399, అఫ్రీన్ 372 మార్కులు సాధించారన్నారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను హెచ్ఎం అక్బర్‌షరీఫ్, ఉపాధ్యాయులు, జామీయ మసీదు కమిటీ సభ్యులు అభినందించారు.

చిన్మయ విద్యాలయ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని చిన్మయ విద్యాలయ విద్యార్థులు పది ఫలితాల్లో ప్రభంజనం సృష్టించినట్లు ప్రిన్సిపల్ జొన్న వీర శేషయ్య తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణవి 581, రామ్‌చరణ్ 575, వర్ధన్ 569, లవనిక 568, చరిత 564, నవ్య 563 మార్కులు సాధించారన్నారు. పాఠశాలలో 91 శాతం ఉత్తీర్ణత నమోదయిందన్నారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్‌తోపాటు కరస్పాండెంట్ భీమరాజ్, ప్రైమరి ఇన్‌చార్జ్ నాగజ్యోతి, ఉపాధ్యాయులు అభినందించారు.

సత్తాచాటిన ధర్మవరం విద్యార్థులు

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

శనివారం ఉదయం విడుదలైన పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. దీంతో ఆయా పాఠశాలలో హెచ్ఎంలు, ఉపాధ్యాయులు మంచి మార్కులు సాధించిన విద్యారులను అభినందించారు కొత్త పేట మున్సిపల్ బాలికల ఉన్నతపాఠశాలలో 82 శాతం ఉత్తీర్ణతసాధించారు. ఇందులో

ముబష్షీరా 584, ఉష్ణశ్రీ 568, స్ఫూర్తి 566, నవ్య 563, దనూష 562మార్కులు సాధించినట్లు హెచ్ఎం మేరి తెలిపారు. అదేవిధం గా ప్రభుత్వబాలుర ఉన్నతపాఠశాలలో 68 మంది విద్యార్థులకు గాను 23 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల హెచ్ఎం శైలజ తెలిపారు. పాఠశాలకు చెందిన పూసలవినయ్ 524, సాయికుమార్ 518, సుభాష్ చంద్రబోస్ 507 మార్కులు సాధించారన్నారు. బిఎస్ఆర్ బాలుర ఉన్నతపాఠశాలలో 219 మందికి గాను 149 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల హెచ్ఎం రాంప్రసాద్ తెలిపారు. ఇందులో సాయిప్రసాద్ 586, హేమంత్ 579, సాయిశ్రీహరి 579, లోకేశ్ 576, వెంకటేష్ 576 మార్కులు సాధించారన్నారు. బిఎస్ఆర్ మున్సిపల్ బాలికల ఉన్నతపాఠశాలలో 204 మందికి గాను 146 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల హెచ్ఎం ఉమాపతి తెలిపారు. పాఠశాలకు చెందిన మోపూరి పూజ 577, బాలంహరిణి 566, మెగావత్అంజలిబాయ్ 574, కలూరి స్నేహశ్రీ 571, మోపూరి గిరిదీప్తి 561 మార్కులు సాధించారన్నారు. అదేవిధంగా గణేష్ మున్సిపల్ ఉన్నతపాఠశాలలో చైతన్య 579, హిమసాత్విక్ రెడ్డి 575, రిదుహాస్న 565, జస్వంత్‌రెడ్డి 556, దేవేంద్ర 553, దివ్య 547, అన్నపూర్ణ 544, దినేష్ కార్తీక్ 526, తేజ 525, బాలమణి 524 మార్కులు సాధించినట్లు పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణరెడ్డి తెలిపారు.

పదిలో మెరిసిన నారాయణ విద్యార్థులు

ప్రజాశక్తి కదిరి టౌన్

10వ తరగతి ఫలితాల్లో కదిరి పట్టణంలోని నారాయణ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పాఠశాలలో మొత్తం 79 విద్యార్థులు విద్యను అభ్యసించగా అందులో సాదాసిక్ 581, జి. విభత 580, జ్ఞాన చరన్ 580, సరియ సాధిక్ 578, జి హేమలత 578 మార్కులు సాధించారు. ఈసందర్భంగా నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ సర్వరాజు మాట్లాడుతూ తమ విద్యార్థులు 41 మంది 550 మార్కులు, 89 మంది 500 పైన మార్కులు సాధించారని చెప్పారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను, అందుకు కృషి చేసిన అధ్యాపకులను అభినందించారు. విద్యార్థులకు, అధ్యాపకులకు ఏజీఎం రమేష్ బాబు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఏవో జక్రియ తదితరులు పాల్గొన్నారు.

సత్తా చాటిన సాధన హై స్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి కదిరి అర్బన్

పట్టణంలోని సాధన హై స్కూల్ విద్యార్థులు పది పరీక్షల్లో సత్తా చాటారు. 60 మంది విద్యార్థులకు గాను 10 మంది550 మార్కులు, 26 మంది 500 మార్కులకు పైగా సాధించినట్లు సాధన హై స్కూల్ నిర్వాహకులు సాదిక్‌బాషా తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అందుకు సహకరించిన ఉపాధ్యాయులకు ఆయన అభినందనలు తెలిపారు.

ఎల్ఆర్‌జి విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

ప్రజాశక్తి-హిందూపురం

మండల పరిధిలోని కిరికెర ఎల్ఆర్‌జి విద్యాలయ విద్యార్థులు పది ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల ఎఒ సంజీవరెడ్డి, హెచ్ఎం ప్రసాదలు పేర్కొన్నారు. పదిఫలితాలపై వారు మాట్లాడుతు పాఠశాల స్థాపించినప్పటి నుంచి తమ విద్యార్థులు ప్రతిభ సాధిస్తున్నారన్నారు. అనన్య 590, అభిజ్ఞ 588, శుభశ్రీ 588, చందన ప్రియ 585, గనవి 583, వినుత 582, సాయి ప్రణతి 581, నందిని 580 మార్కులు సాధించారన్నారు. పరీక్షకు మొత్తం 152 మంది విద్యార్థులు హాజరుకాగా అందులో 54 మంది 500 పైగా మార్కులు సాధించినట్లు చెప్పారు. 53 మంది 400 పైబడి మార్కులు సాధించారన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల సెక్రటరీ బాలసుందరంతో పాటు హెచ్ఎం ప్రసాద్, ఎఒ సంజీవ్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

'బ్లూమూన్' విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి కదిరి టౌన్

10వ తరగతి ఫలితాల్లో కదిరి రూరల్ మండలంలోని బ్లూమూన్ విద్యా సంస్థకు చెందిన విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. బ్లుమూన్ పాఠశాలలో 2023 విద్యా సంవత్సరంలో మొత్తం 79 విద్యార్థులు పరీక్షలు రాశారు. అందులో పి. శివ మోహన్ 576, కె. కులదీప్ నాయక్ 576, పి. అష్రఫ్ అలీ ఖాన్ 575, జి .సంధ్య 571, ఎన్‌వి. కావ్య 567, ఎల్. హృతిక్ వర్ధన్ రెడ్డి 567, ఎన్. కుముద వర్షిని 566, కె. అనుహ్య 561, ఎం. విగ్నేష్ కుమార్ రెడ్డి 561 మార్కులు సాధించారు. 32 మంది విద్యార్థులు 500 మార్కులు పైన సాధించారు. ఈసందర్భంగా బ్లూమూన్ విద్యాసంస్థల అధినేత మంచి శివశంకర్ మాట్లాడుతూ తమ విద్యాసంస్థల విద్యార్థులు సాధించిన ఘన విజయం పట్ల ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతిభ సాధించిన విద్యార్థులకు, అందుకు సహకరించిన అధ్యాపకులకు అభినందనలు తెలిపారు.

హరీష్ స్కూల్ విద్యార్థుల విజయదుందుభి

ప్రజాశక్తి - కదిరి టౌన్

మండల పరిధిలోని ఎరుకులవాండ్ల పల్లి సమీపంలో వున్న హరీష్ పాఠశాల విద్యార్థులు శనివారం వెలువడిన పదో తరగతి ఫలితాల్లో విజయదుందుభి మోగించారు. కె. వేదశ్రీ 566, పి. గీతారెడ్డి 566, ఎన్. లహరి 563, ఎన్. విష్ణుప్రియ 553, యం. దినేష్ 553 మార్కులు సాధించినట్లు హరీష్ స్కూల్ ప్రిన్సిపల్ యంయస్. కిరణ్ తెలిపారు. మొత్తం 45 మంది విద్యార్థులలో 9 మంది విద్యార్థులు 90 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించగా, ప్రథమ స్థానంలో 42 మంది, ద్వితీయ స్థానంలో ఇరువురు విద్యార్థులు నిలిచారని చెప్పారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులను అందుకు సహకరించిన ఉపాధ్యాయులను ప్రిన్సిపల్ అభినందించారు.

నితేష్ 582 మంజునాథ్ 577 యశ్వంత్ 574

ఎస్ఎస్‌సి ఫలితాల్లో శ్రీచైతన్య స్కూల్ విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి-అనంతపురం

పదో తరగతి ఫలితాల్లో స్థానిక కోర్టు రోడ్డులోని శ్రీ చైతన్య టాలెంట్ స్కూలు విద్యార్థులు విజయదుంధుభి మోగించారు. నితేష్ 582 మార్కులు సాధించాడు. ఇంతటి ఫలితాలు సాధించేందుకు సహకరించిన తల్లితండ్రులు, విద్యార్థులకు కరస్పాండెంట్ నరేంద్ర, హెచ్ఎం ప్రభంజన అభినందనలు తెలిపారు.

ఆత్మకూరు టాపర్ జి.జోషిత

ప్రజాశక్తి-ఆత్మకూరు

పదోతరగతి పరీక్ష ఫలితాల్లో ఆత్మకూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన జి.జోషిత 568 మార్కులతో మండల టాపర్‌గా నిలిచినట్లు ఎంఇఒ నరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మూడు సెంటర్లలో పరీక్షలు నిర్వహించగా 423 మంది విద్యార్థులు పరీక్షలు రాసి 223 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. అలాగే గోల్డెన్ బెల్ స్కూల్ విద్యార్థినికి పూజిత 559, తలుపూరు జడ్పీ హైస్కూల్‌కు చెందిన జి.దీక్షితకు 559 మార్కులు వచ్చాయి. అదేవిధంగా జడ్పీ హైస్కూల్‌లో 9 మంది విద్యార్థులు 400పైన 500లోపు మార్కులు సాధించినట్లు తెలిపారు.

'శ్రీనివాస విద్యానికేతన్' విజయకేతనం

ప్రజాశక్తి-బెలుగుప్ప

ప్రతిభ కనబరిచిన విద్యార్థి

టెన్త్ ఫలితాల్లో మండల కేంద్రంలోని శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. పాఠశాలకు చెందిన కె.బి మోక్షితసాయి 568 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. ఈ సందర్భంగా మండల టాపర్‌గా నిలిచిన మోక్షిత్‌సాయిని విద్యానికేతన్ కరస్పాండెంట్ వి.శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు సుమ అభినందించారు. అలాగే కాలువపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బి.నందిని 560, బిందు 556, వెంకటాద్రిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మద్దూరి హర్షవర్ధన్ 554 మార్కులు సాధించారు. అలాగే కెజిబివికి చెందిన పి.వేద చందన 540 మార్కులు సాధించింది.

రాతిదూలం లాగుడుపోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-శింగనమల

మండలంలోని నాగులగుడ్డం గ్రామంలో వెలసిన వీరాంజనేయ స్వామి తిరుణాల సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన రాతిదూలం లాగుడు పోటీలను తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ప్రారంభించారు. పోటీల అనంతరం విజేత వృషభాల యజమానులకు బహుమతులు అందజేశారు. తర్వాత ఇరుసు పందెం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాతిదూలం లాగుడు పోటీలను ప్రారంభిస్తున్న తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

పదోతరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పెద్దపప్పూరు

ప్రతిభ కనబరిచిన విద్యార్థి

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మండలంలోని నరసాపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యనభ్యసించిన అరవింద్‌కుమార్ 571 మార్కులతో మండల టాపర్‌గా నిలిచినట్లు ఎంఇఒ శ్రీదేవి తెలిపారు. మండల వ్యాప్తంగా 302 మంది పరీక్షలు రాయగా 183 మంది పాసై 60.60 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ నరసాపురం పాఠశాలలో 74 శాతం, చీమలవాగుపల్లి పాఠశాలలో 83.33 శాతం, జూటూరు 77.42 శాతం, పెద్దపప్పూరు 61.96 శాతం, అమ్మలదిన్నె 57.14 శాతం, గార్లదిన్నె 57.14 శాతం, జూటూరు కస్తూరిబా 38.47 శాతం, పెద్దయక్కలూరు 28.57 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

గుత్తిలో 67 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-గుత్తి

పది పరీక్ష ఫలితాల్లో మండలంలో 67 శాతం మంది ఉత్తీర్ణులైనట్లు మండల విద్యాధికారి బి.రవినాయక్ తెలిపారు. మండల వ్యాప్తంగా 26 ప్రభుత్వ, ప్రయివేటు ఉన్నత పాఠశాలలకు సంబంధించి 1,333 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 903 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. ఎపి బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని హాసిని 587 మార్కులు, కెప్టెన్ కేకే స్వామి ఉన్నత పాఠశాల విద్యార్థి అంబటి రాజేష్ 587 మార్కులతో మండల టాపర్లుగా నిలిచారన్నారు.

టెన్త్ ఫలితాల్లో 75శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదోతరగతి విద్యార్థులు 75 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి రాముడు తెలిపారు. ఇందులో కెజిబివిలో చదువుతున్న లక్ష్మి 567, లక్ష్మంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు యువరాజు 561, సతీష్ 558, పెద్దవడుగూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో రహంతుల్లా 546, చిత్రచేడులో అర్చన 544 మార్కులు సాధించినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా 457 మంది పరీక్షలు రాయగా 342 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. కాగా సరస్వతి విద్యామందిర చదివిన యశ్వంత్ 587 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. అలాగే ఆదర్శ పాఠశాలకు చెందిన వెన్నెల 558 సాధించాడు.

వివేకానంద పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఉరవకొండ

ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన పట్టణంలోని వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాల అత్యుత్తమ ఫలితాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. పాఠశాలకు చెందిన అనూషా 585, అంజలి 583, సుభాన్ 579, రాజోలు శ్రావణి 570 మార్కులు సాధించారు.

పుట్లూరులో 55 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-పుట్లూరు

మండలం వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షల్లో 55 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారిణి శ్రీదేవి తెలిపారు. మండలంలో 303 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 166 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మండలంలో టాపర్‌గా కడవకల్లుకు చెందిన జశ్వంత్‌రెడ్డి 584 మార్కులు సాధించినట్లు తెలిపారు.

సత్తాచాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

ప్రజాశక్తి-యాడికి

పదవ తరగతి ఫలితాల్లో ప్రయివేటు పాఠశాలలకు దీటుగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మోడల్ స్కూల్‌లో మౌనిక 548, కస్తూరిబాలో మద్దూరి కీర్తి 498 మార్కులు సాధించింది. అదేవిధంగా తూట్రాళ్లపల్లి హైస్కూల్ విద్యార్థి మొహమ్మద్ రియాజ్ 564, యాడికి హైస్కూల్ సుస్వాగత్ 537 మార్కులు సాధించారు. ఇకపోతే ప్యారడైస్ విద్యార్థి శ్రీ గణేష్ 587 మార్కులతో మండల టాపర్‌గా నిలిచారు. విజన్ పాఠశాలకు చెందిన మల్లికార్జునరావు 574 మార్కులు సాధించాడు.

టెన్త్ ఉత్తీర్ణతలో మోడల్ స్కూల్ టాప్

ప్రజాశక్తి-గార్లదిన్నె

పదవ తరగతి పరీక్షల్లో మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు మొదటిస్థానంలో నిలిచారు. మండలంలో 578 మంది పరీక్షలు రాయగా 291 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో మోడల్ స్కూల్‌కి చెందిన ఇ.ప్రవీణ్‌కుమార్ 565, కె.పల్లవి 561, హేమంత్‌కుమార్ 548 మార్కులు సాధించారు. మోడల్ స్కూల్‌లో 91 మంది పరీక్ష రాయగా 77 మంది ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపల్ సతీష్‌కుమార్ తెలిపారు.

పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు

పైప్‌లైన్ పనుల పరిశీలన

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

నగరంలోని కల్పనా జోష్ కాలనీ, నారాయణరెడ్డి కాలనీ, భాగ్యనగర్ బిందెల కాలనీల్లో ఏర్పాటు చేస్తున్న పైప్‌లైన్ పనులను మేయర్ మొహమ్మద్ వసీం శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ఎక్కడా నీటి సమస్య రాకుండా చూడాలన్న ఉద్దేశంతోనే పైప్‌లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పైప్‌లైన్ ద్వారా దాదాపు 500 నివాసాలకు పూర్తిస్థాయిలో నీరు అందించనున్నట్లు తెలిపారు. పేదలు ఎక్కువ నివసించే ప్రాంతాల్లో ఎక్కడా నీటి సరఫరాకు అంతరాయం లేకుండా రోజూ అందించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా చంద్రా హాస్పిటల్ సమీపంలో జరుగుతున్న కాలువల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వాసంతి, విజయభాస్కర్‌రెడ్డి, డిఇఇలు నరసింహులు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటాం

హార్టికల్చర్ కమిషనర్ ఎస్ఎస్ శ్రీధర్

ప్రజాశక్తి-గార్లదిన్నె

రైతులతో మాట్లాడుతున్న హార్టికల్చర్ కమిషనర్ ఎస్ఎస్ శ్రీధర్

వర్షాలతో పంట లు నష్టపోయిన ప్రతిరైతునూ ఆదుకుంటామని హార్టికల్చర్ కమిషనర్ ఎస్ఎస్ శ్రీధర్ భరోసా ఇచ్చారు. శనివారం మండల కేంద్రంలోని కల్లూరులో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న వరిపంటను జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన రైతులందరికీ న్యాయం చేస్తామన్నారు. అలాగే ఈ క్రాప్ బుకింగ్ చేసుకున్న రైతులకు ఇప్పుడు సబ్సిడీ ద్వారా నష్టపరిహారాన్ని చెల్లిస్తామన్నారు. కాగా వర్షానికి తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. మండలవ్యాప్తంగా 612 ఎకరాల్లో వరిపంటకు నష్టం వాటిల్లినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎడిఎ వెంకటరాముడు, తహశీల్దార్ ఉషారాణి, మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్, రైతులు పాల్గొన్నారు.

పివికెకెలో ప్రాంగణ నియామకాలు

ప్రజాశక్తి-అనంతపురం

నగర సమీపంలో ఉన్న రుద్రంపేట పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ప్రముఖ ప్రఖ్యాత సంస్థ సూర్యటెక్ సొల్యూషన్స్ హైదరాబాదు ఆధ్వర్యంలో ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బండి రమేష్‌బాబు మాట్లాడుతూ ఇంజినీరింగ్, డిప్లొమా చివరి సంవత్సరం చదువుతున్న అన్ని విభాగాల విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా 110 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. ప్రాంగణ నియామక అధికారి భానుకిరణ్ మాట్లాడుతూ బృంద చర్చలు, సాంకేతిక ఇంటర్వ్యూ, హెచ్ఆర్ ఇంటర్వ్యూ అనంతరం పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాల నుంచి 70 మంది, డిప్లొమా కళాశాల నుంచి 40 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ డాక్టర్ పల్లె కిషోర్, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, డిప్లొమా కళాశాల ప్రిన్సిపాల్ వైభవ్, సంస్థ ప్రతినిధులు మేనేజర్ సతీష్‌కుమార్, టెక్నికల్ లీడ్ వినోద్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులతో పివికెకె కళాశాల సిబ్బంది

'పది' ఫలితాల్లో ఎంజెపి బాలికల హవా

ప్రజాశక్తి-గుమ్మఘట్ట

మండల పరిధిలోని 11 హైస్కూళ్లలో బాలికలు పైచేయి సాధించారు.మొత్తం 501 మందికి గానూ 272 మంది (54.49%) విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గుమ్మగట్ట ఎంజెపి(మహాత్మా జ్యోతిబాపూలే) బాలికల పాఠశాలలో 75 మందికి 63 మంది (84%) ఉత్తీర్ణత సాధించి మండలంలోనే ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ పాఠశాలలో కే.అర్చన-564(గుమ్మగట్ట), జి.భూమిక-542(గౌనుకుంట), కే.సంజన-542(రంగచేడు), కె.అనుష్క-539(పోలేపల్లి) మార్కులు సాధించారని ప్రిన్సిపల్ శ్రీదేవి తెలిపారు. కేజీబీవీలో 38 మందికి 20 మంది(53%) ఉత్తీర్ణత సాధించారు. ప్రియదర్శిని-483 (గోనబావి), ఎం.తేజస్విని-466 (గుండెగానిపల్లి), ఎస్.మమత-459 మార్కులు సాధించారు. గుమ్మఘట్ట బాలుర హైస్కూల్‌లో 35 మందికి 13 మంది(36%) ఉత్తీర్ణత సాధించారు. దేవేంద్ర-483, సి.వంశీ-475, సి.ప్రజ్వల్-459 మార్కులు సాధించారు. గొల్లపల్లి హైస్కూల్‌లో 96 మందికి 43 మంది(46%) ఉత్తీర్ణత సాధించారు. ఈ.శ్రావణి-563, జి.నాగప్ప-498 (గలగల), డి.చందు-487(గలగల) మార్కులు సాధించారు. నేత్రపల్లి హైస్కూల్‌లో 60 మందికి 30 మంది(50%) ఉత్తీర్ణత సాధించారు. హన్సిక-536, ప్రశాంత్-476, పవన్-465 మార్కులు సాధించారు. కలుగోడు హైస్కూల్‌లో 26 మందికి 10 మంది(38%) పాసయ్యారు. తప్పెడ లక్ష్మి-450, పసుపులేటి అర్చన-414, రాజేష్-405 మార్కులు సాధించారు. రంగచేడు హైస్కూల్‌లో 35 మందికి 22 మంది(63%) ఉత్తీర్ణులయ్యారు. డి.అనితమ్మ-469, అనిత-455, గౌతమి-445 ఉత్తీర్ణత సాధించారు. పూలకుంట హైస్కూల్‌లో 34 మందికి 16 మంది (47%) ఉత్తీర్ణత సాధించారు. బోయరాజు-493, పి.ప్రశాంత్-472, పి.లింగన్న-432 మార్కులు సాధించారు. తాళ్లకెర హైస్కూల్‌లో 46 మందికి 22 మంది(47%)ఉత్తీర్ణత సాధిం చారు. అక్షిత-508(తాళ్లకెర), సిరి-498(రంగసముద్రం), కేశవరెడ్డి-459 (రంగసముద్రం) 459 మార్కులు సాధించారు. భూప సముద్రం హైస్కూల్‌లో 31 మందికి 24 మంది(77%) ఉత్తీర్ణత సాధించారు. రంజితమ్మ-522, ఎల్లప్ప-506, బి.రోజమ్మ-499 మార్కులు సాధిం చారు. గోనబావి హైస్కూల్‌లో 25 మందికి 9 మంది(36%) ఉత్తీర్ణత సాధించారు.

ఎం. శ్రీదేవి, ప్రిన్సిపల్

కె.అర్చన(564)

కె.సంజన(542)

కె.అనుష్క(539)

బొమ్మనహాల్ మండలంలో 51శాతం ఉత్తీర్ణత

బొమ్మనహాల్ : మండల పరిధిలోని 9 జిల్లా పరిషత్ హైస్కూళ్లు, కెజిబివి, ప్రయివేట్ పాఠశాలలు కలిపి మొత్తం 687 మంది పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాయగా 343 మంది (51 శాతం ఉత్తీర్ణత) పాసైనట్లు మండల విద్యాధికారి తిమ్మప్ప తెలిపారు. బొమ్మనహాల్‌లో 80 మందికి 40 మంది, ఉద్దేహాల్‌లో 92 మందికి 47, గుడ్‌షెపర్డ్ స్కూల్‌లో ఆరుగురికి ఐదుగురు, లింగదహాల్‌లో 31 మందికి 14, గోవిందవాడలో 91 మందికి 35, శ్రీధరఘట్టలో 64 మందికి 36, దేవగిరిలో 14 మందికి 9, డి. హొన్నూరులో 70 మందికి 18, నేమకల్‌లో 28 మందికి 9, చంద్రగిరిలో 44 మందికి 17, ప్రతిభ స్కూల్‌లో 61 మందికి 55, డి.హొన్నూరులో 70 మందికి 18, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ లో 41 మందికి 21 మంది పాసయ్యారు. పాసైన వారిలో బాలికలది పైచేయి కాగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం తగ్గింది. ఉద్దేహాల్ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి సాజన్ సుదర్శన్ 558, ప్రతిభ స్కూల్ విద్యార్థిని కొండపల్లి భావన 558 మార్కులతో మండల టాపర్లుగా నిలిచారు.

సాజన్ సుదర్శన్(558)
ఉద్దేహాల్ జడ్పీ స్కూల్

కొండపల్లి భావన(558)
ప్రతిభ స్కూల్

కళ్యాణదుర్గంలో 58శాతం..

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

పదో తరగతి ఫలితాల్లో కళ్యాణదుర్గం మండలంలో 58 శాతం ఉత్తీర్ణత వచ్చినట్లు ఎంఈఓ విజయకుమారి తెలిపారు. ఈ మేరకు శనివారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. మండలంలోని 22 పాఠశాలలకు గానూ మొత్తం 1,114 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 639 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. కాగా లిటిల్ రోజస్ పాఠశాలకు చెందిన అనన్య 580 మార్కులు సాధించి పట్టణ టాపర్‌గా నిలిచింది.

అనన్య 580

సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు

మంత్రి ఉషశ్రీ చరణ్

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందిన రాష్ట్ర స్త్రీ శిశుసంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ తెలిపారు. సోమవారం సాయంత్రం కంబదూరు మండలం పాళ్లూరు గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వర్తింపుపై అడిగి తెలుసుకున్నారు. అర్హులందరకీ ప్రభుత్వ పథకాలను అందజేస్తామని చెప్పారు.

గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఉషశ్రీ చరణ్

రాయదుర్గంలో 64 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-రాయదుర్గం

రాయదుర్గం మండలంలో పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 64 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు మండల విద్యాశాఖ అధికారిని నాగమణి తెలిపారు. మండలంలో మొత్తం 1,315 విద్యార్థు లకు గాను 845 మంది (64 శాతం) ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ పాఠశాలల విషయానికొస్తే 1045 మందికి గాను 597 మంది (57.13 శాతం), ప్రైవేట్ పాఠశాలలు 270 మందికి గాను 248 మంది (91.85 శాతం) ఉత్తీర్ణులయ్యారు. రాయదుర్గం పట్టణంలో 795 మందికి గాను 487 మంది(61.26 శాతం), గ్రామీణ ప్రాంతంలో 250 మందికి గాను 110 మంది (44 శాతం), మున్సిపల్ పాఠశాలల విషయానికొస్తే 318 మందికి గాను 173 మంది (54.4 శాతం) విద్యార్థులు ఉత్తీర్ణత సాధించా రు. వీరిలో ఏవిఆర్ కాన్సెప్ట్ స్కూల్ కు చెందిన వి.అదీప్ 589 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానాన్ని సాధించాడు. సెయింట్ పాల్ ఉన్నత పాఠశాలకు చెందిన బి.శరత్ కుమార్ 587 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, మోడల్ పాఠశాలకు చెందిన ఎం వెంకటేష్ 585 మార్కులతో మూడో స్థానాన్ని, క్రీసెంట్ పాఠశాలకు చెందిన ఎం చైత్ర 584 మార్కులతో నాలుగవ స్థానాన్ని సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, పాఠశాలల నిర్వాహకులను ప్రధానోపాధ్యాయులను ఎంఈఓ నాగమణి అభినందించారు.

వి.అదీప్(589)
ఏవిఆర్ స్కూల్

బి.శరత్‌కుమార్ (587)
సెయింట్‌పాల్ పాఠశాల

ఎం.వెంకటేష్(585)
ఆదర్శ పాఠశాల

ఎం.చైత్ర (584)
క్రీసెంట్ పాఠశాల

రాతిదూలం లాగుడు పోటీలు

గుత్తి:మండలంలోని ఉబిచెర్ల గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శనివారం రాష్ట్రస్థాయి రాతి దూలంలాగుడు పోటీలు నిర్వహించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో శివలింగ, ధ్వజస్తంభ ప్రతిష్టను పురస్కరించుకుని పోటీలు జరిగాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వషభాలు వచ్చి రాతిదూలం లాగుడు పోటీల్లో పాల్గొనగా నంద్యాల జిల్లా పెద్ద కొట్టాలకు చెందిన కేశవరెడ్డి వృషభాలు ప్రథమస్థానం సాధించాయి. అలాగే అనంతపురం జిల్లా పెంచలపాడు గ్రామానికి చెందిన భీమలింగప్ప, పిఆర్ పల్లికి చెందిన శివ కోటి వృషభాలు 2వ స్థానంలో నిలిచాయి. కె.ఉబిచర్లకు చెందిన పూల గోవిందు వృషభాలు 3వ స్థానం, మేడిమాకులపల్లికి చెందిన తోట తిరుపాల్‌రెడ్డి వృషభాలులు 4వ స్థానం, బుక్కరాయసముద్రానికి చెందిన శంకర్‌నాయక్ వృషభాలు 5వ స్థానం, పిఆర్.పల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్ వృషభాలు 6వ స్థానం దక్కించుకున్నాయి. విజేతలకు నిర్వాహకులు నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి చితంబరి, నాయకులు రామ రంగారెడ్డి, లక్ష్మీనారాయణ, నారాయణస్వామి, డీలర్ శ్రీనివాసులు, రామకృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.మల్లికార్జున

ఆఫీస్ సూపరింటెండెంట్‌ను సస్పెండ్ చేయాలి

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.మల్లికార్జున

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రిలో నియంతలా వ్యవహరిస్తూ కార్మికులు, వైద్య సిబ్బందిని ఇబ్బందులకు గురి చేస్తున్న ఆఫీస్ సూపరింటెండెంట్ రాంప్రసాద్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.మల్లికార్జున డిమాండ్ చేశారు. ఆయన తన విధులను నిర్వర్తించకుండా ఆసుపత్రి సిబ్బంది, కార్మికులను, ముఖ్యంగా మహిళా కార్మికులను తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. అతడు చెప్పినట్టు వినాలని, లేకపోతే విధుల నుంచి తొలగిస్తానని, బదిలీ చేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. ముఖ్యంగా తన కార్యాలయాన్ని సొంత నివాసంగా మార్చుకొన్నారని మండిపడ్డారు. సెక్యూరిటీ గార్డ్స్, స్వీపర్లను నానా దుర్భాషలాడుతున్నాడ న్నారు. అంతేకాకుండా కార్మికులను నెలల కొద్దీ పనులనకు దూరం చేసి వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నాడన్నారు. ఇంత చేస్తున్న అతడిపై ఏ ఒక్క అధికారీ ప్రశ్నించకపోవడం దేనికి సంకేతమని ఆసుపత్రి సూపరింటెండెంట్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు తక్షణమే స్పందించి ఈ నియంతత్వ అధికారిపై తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి సస్పెండ్ చేయాలని, లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆస్పత్రి ముందు ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

ప్రసన్న వెంకటరమణస్వామికి శేష వాహనోత్సవం

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంలో వెలసిన ప్రసన్న వెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారికి శేష వాహనోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఆలయ పాలకమండలి అధ్యక్షుడు గౌని పాలాక్షి రెడ్డి, పురపాలక సంఘం మాజీ అధ్యక్షుడు గౌని ఉపేంద్ర రెడ్డి, పాలకమండలి సభ్యులు ఆర్. సత్యనారాయణ, రాయదుర్గం తాలూకా కుర్ని శెట్టి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పిల్లల కోసం బైబిల్ స్కూల్

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంలోని నేసేపేట ఎఫ్రతా ప్రార్థనా మందిరంలో పాస్టర్ సమ్యూల్ నేతత్వంలో సోమవారం నుంచి శనివారం వరకూ 500 మంది పిల్లలకు వెకేషన్ బైబిల్ స్కూల్ నిర్వహించారు. ఇందులో పిల్లలకు ఉచిత వసతి, భోజనం ఏర్పాటు చేస్తూ దేవుని వాక్యము బోధించి ఎలా జీవించాలి, పాపం, దొంగతనం, మోసం చేయకూడదు, అబద్ధాలు ఆడరాదు, అందరినీ ఎలా గౌరవించాలి, ఎలా ప్రేమించాలి అని పిల్లలకు శిక్షణ ఇచ్చారు. సంఘ సభ్యులతో కలిసి బాత్రూం క్లీనింగ్, మార్కెటింగ్, మందిరం కడుగుట, వంట పరిచర్య, సండే స్కూల్ పిల్లలకు టీచర్‌గా చేయుట గత వారం రోజుల నుంచి వారు చేసిన పరిచర్యకు దేవుడు వారందరినీ ఆశీర్వదించాలని కోరారు.

ర్యాలీ నిర్వహిస్తున్న బైబిల్ స్కూల్ నిర్వాహకులు

పి.కవిత (586) జి.కుందన గౌరి(585) ఎన్.తరుణి(585) కె.విష్ణుప్రియ(585)

'వివేకానంద' విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి-గోరంట్ల

పదో తరగతి ఫలితా ల్లో స్థానిక వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు 59 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల నిర్వాహకులు ప్రవీణ్ తెలిపారు. వారిలో ఏడుగురు 580పైన, 15 మంది 570పైన, 24 మంది 550పైన, 41 మంది 500పైన మార్కులు సాధించారని ఆయన తెలిపారు.

'ప్రగతి, గ్లోబల్ జెన్' ప్రతిభ

ప్రజాశక్తి-పెనుకొండ

పట్టణంలోని ప్రగతి, గ్లోబల్ జెన్ పాఠశాలల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఛైర్మన్ యు.శ్రీనివాసులు, కరస్పాండెంట్ మంజువాణి తెలిపారు. ఎస్.సోఫియా 580 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. అలాగే సి.ఏ.ఇందు-579, ప్రమోద-576, తేజస్విని-572, రిషిత-569, పూజ-526 మార్కులు సాధించారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

కె.శరణ్య(594) ఏ.చందనశ్రీ(581) జయప్రకాష్(581) భాస్మిత(580)

'శాంతినికేతన్' విజయకేతనం

ప్రజాశక్తి-పెనుకొండ

పట్టణంలోని శాంతినికేతన్ పాఠశాలలో 90 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కరస్పాండెంట్ జె.శ్రీకాంత్ రెడ్డి, హెడ్ మాస్టర్ అరుణ తెలిపారు. కె.శరణ్య 594 మార్కులతో మండల టాపర్‌గా నిలిచిందన్నారు. అలాగే ఏ.చందనశ్రీ, స్వప్నిత్ జయప్రకాష్-581, భాస్మిత-580 మార్కులు సాధించారు.

పది ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన రవీంద్రభారతి పాఠశాల విద్యార్థులు

రవీంద్ర భారతిలో వంద శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-గుడిబండ

స్థానిక రవీంద్ర భారతి పాఠశాల విద్యార్థులు 14 మంది పరీక్షలు రాయగా అందరూ పాసై 100% ఉత్తీర్ణత సాధించినట్లు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చిత్తయ్య, మేనేజర్ రాజు, హెచ్‌ఎం రామాంజనేయులు తెలిపారు. యు.రష్మిత 600 మార్కులకు 579 సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. అలాగే ఎస్. చందన-574, ఆర్.గౌతమి-559, శిరీష 559, వి.వినయశ్రీ 555, బి.లలిత 534, వి.అర్చన 503 మార్కులు సాధించారు.

మండల టాపర్ సాయి విద్యానికేతన్

ప్రజాశక్తి-అమరాపురం

పదో తరగతి ఫలితాల్లో కృషి-585(సాయి విద్యానికేతన్), బిందు-581 (అలుకూరు జడ్పీహెచ్‌ఎస్), అక్షయ-558 (ఏపీఆర్‌ఎస్ అంబేద్కర్ గురుకుల పాఠశాల), యశ్వంత్ చరన్-557(సాయి విద్యానికేతన్) మార్కుల సాధించి మండల టాపర్లుగా నిలిచారని ఎంఈఓ గాజుల సత్యనారాయణ తెలిపారు. వలస జడ్పీహెచ్‌ఎస్‌లో 23 మందికి 8, వి.అగ్రహారంలో ఐదుగురికి ఐదుగురు, గౌడన్నకుంట జడ్పీహెచ్‌ఎస్‌లో 56 మందికి 27మంది, అమరాపురంలో 111 మందికి 24 మంది, అలుగూరులో నలుగురికి ముగ్గురు, హేమావతిలో 65 మందికి 14మంది, బసవనపల్లిలో 43 మందికి 14 మంది, కేశవరం 50 మందికి ఆరుగురు, మోడల్ స్కూల్‌లో 94మందికి 49మంది, కెజిబివిలో 39 మందికి ఆరుగురు, అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 76 మందికి 58 మంది, సాయి విద్యానికేతన్‌లో 23 మందికి 15 మంది, వాసవి విద్యా మందిరంలో 36 మందికి 27 మంది ఉత్తీర్ణత సాధించారు.

'నారాయణ' ప్రభంజనం

ప్రజాశక్తి-గోరంట్ల

స్థానిక నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 38 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కరస్పాండెంట్ లక్ష్మీపతి తెలిపారు. శర్వాణి-589, హర్ష నందిని-587, కుశ్వంత్-581, చందన-573, హర్షియ-574, మోహన్ నాయక్-570తో పాటు 570కి పైన మరో ముగ్గురు, 500కు పైన 19 మంది విద్యార్థులు మార్కులు సాధించారన్నారు.

'శ్రీ చైతన్య' విజయదుందుభి

ప్రజాశక్తి-గోరంట్ల

పట్టణంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 41 మంది పరీక్షలు రాయగా అందరూ పాసై 100% ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ ఇర్షాద్ తెలిపారు. అత్యధికంగా తేజల్ రెడ్డి 582 మార్కులు సాధించాడని తెలిపారు. అలాగే పట్టణంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో 38 మందికి 27 మంది విద్యార్థినులు (71శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ విజయ్‌కుమార్ తెలిపారు.

'ఉదయ్ కిరణ్' సత్తా

గోరంట్ల : పట్టణంలోని ఉదయ్ కిరణ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 52 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ మధు తెలిపారు. హేమంత్ రెడ్డి 577 మార్కులు సాధించగా, పలువురికి 500కు పైన మార్కులు వచ్చాయన్నారు.

కర్నాటకలో బిజెపి ఓటమి ఖాయం

ప్రజాశక్తి-గోరంట్ల రూరల్

కర్నాటకలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఓటమి ఖాయమని, కాంగ్రెస్ విజయం సాధిస్తుందని పెనుగొండ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పాలసముద్రం నరసింహులు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 130 స్థానాలకు పైగా విజయం సాధిస్తుందని తెలిపారు. దేశంలో పలు రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యపద్ధతిలో ఎన్నికైన వివిధ పార్టీల ప్రభుత్వాలను మోడీ కూల్చివేసి బీజేపీ ప్రభుత్వాలను ఏర్పాటు చేశారని, మోడీకి, బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడిన రాజకీయ పార్టీల నాయకులను ఈడీ, సీబీఐ లాంటి సంస్థలతో ఇబ్బందులు పెడుతున్నారన్నారు. కులాలు, మతాలు, మందిర్-మసీద్‌ల మధ్య బీజేపీ చిచ్చు పెడుతుందని, అయితే దక్షిణ భారత దేశ ప్రజలు ఇలాంటి జిమ్మిక్కులు నమ్మరన్నారు. దేశ శ్రేయస్సు కోరే కన్నడ ప్రజలు, ఏపీ నుంచి వెళ్లి కర్నాటకలో స్థిరపడిన తెలుగు ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

చిన్నంపేటలో గ్రామసభ

ప్రజాశక్తి-చెన్నేకొత్తపల్లి

రామగిరి సర్కిల్ సిఐ చిన్నగౌస్ శనివారం ఉదయం ఎస్ఐ శ్రీధర్, పోలీస్ సిబ్బందితో కలిసి చెన్నేకొత్తపల్లి మండల పరిధిలోని చిన్నంపేట గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా మద్యం విక్రయించే వారి ఇళ్లలో తనిఖీ చేశారు. అనంతరం గ్రామసభ నిర్వహించి కర్నాటకలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో గొడవల జోలికి వెళ్లకూడదని, ఎన్నికల రోజు దొంగ ఓట్లు వేయడానికి వెళ్లకూడదని మద్యానికి బానిస కావద్దని, పేకాట, మట్కా, మద్యం అమ్మే వారి సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

రొద్దం మండల టాపర్ హేమలత

ప్రజాశక్తి-రొద్దం

తురకలాపట్నం పాఠశాలలో 50 మందికి 35మంది ఉత్తీర్ణత సాధించారు. కురుబ హేమలత 584 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలలో 65 మందికి 51మంది పాస్ కాగా పృథ్వీరాజ్ 563 మార్కులతో రెండో స్థానం, టీచ్ హైస్కూల్ విద్యార్థులు సాయితేజ, జస్వంత్ 550 మార్కులతో మూడో స్థానంలో ఉన్నారు. టీచ్ పాఠశాలలో 22 మందికి 21 మంది పాసవగా ఏడుగురు 500కి పైగా సాధించారు. కెజిబివిలో 35 మందికి 28 మంది పాసవగా ఏడుగురు 500కి పైగా సాధించారు. మదర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 22 మందికి 20 మంది పాసవగా ఒక విద్యార్థి 512 మార్కులు సాధించాడు. పెద్దగువ్వలపల్లి హైస్కూల్‌లో 15 మందికి 11 మంది పాసయ్యారు. దొడగట్ట హైస్కూల్‌లో 25 మందికి 16 మంది, కోగిర హైస్కూల్‌లో 55 మందికి 29 మంది, నారాయణపల్లి హైస్కూల్‌లో 22మందికి 11 మంది ఉత్తీర్ణత సాధించారు.

హేమలత (584) పృథ్వీరాజ్ (563)

గోరంట్ల బీసీ హాస్టల్ విద్యార్థికి 572 మార్కులు

ప్రజాశక్తి-గోరంట్ల

పట్టణంలో ప్రభుత్వ బీసీ హాస్టల్ విద్యార్థి హరికష్ణకు పదో తరగతి ఫలితాల్లో 572 మార్కులు విద్యార్థికి వచ్చినట్లు హాస్టల్ వార్డెన్ గోపాల్ తెలిపారు. హాస్టల్లో చదువుతున్న విద్యార్థి హరికష్ణకు 572 మార్కులు రావడం సంతోషం వ్యక్తం చేశారు.

హరికష్ణ(572)

సోమందేపల్లిలో..

జూలుకుంట ప్రభుత్వ పాఠశాల 81 శాతం ఉత్తీర్ణతతో మండలంలో ప్రథమ స్థానంలో నిలవగా చాలకూరు ప్రభుత్వ పాఠశాల 46% ఉత్తీర్ణతతో చివరి స్థానంలో నిలిచింది. క్రీస్తు జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు 95% ఉత్తీర్ణులవగా కె.జయశ్రీ 575 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 61 శాతం, కెజిబివిలో 64శాతం ఉత్తీర్ణత సాధించారు.

గుడిబండలో..

మండల వ్యాప్తంగా పది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలుండగా మొత్తం 457 మంది పదో తరగతి పరీక్షలు రాయగా 153 మంది ఉత్తీర్ణులయ్యారు. మోరుబాగల్ పాఠశాలకు చెందిన ఆర్.అమూల్య 539 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. అలాగే కేకే పాలెం పాఠశాలకు చెందిన మిథున్ 534 మార్కులతో రెండో స్థానం, గుడిబండ పాఠశాలకు చెందిన సుస్మిత 525 మార్కులతో తతీయ స్థానంలో నిలిచారు.

పి.కీర్తన (543)

మడకశిర రూరల్‌లో..

మడకశిర మండల పరిధిలోని గుండుమల ఉన్నత పాఠశాలలో విద్యార్థిని పి.కీర్తన-543, నీలకంఠాపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థినులు వైష్ణవి-477, లావణ్య-471 మార్కులు సాధించారు.

హైకోర్టు తీర్పుతో అమరావతి పేదలకు ఊరట

ప్రజాశక్తి-పెనుకొండ

ఏజెపి ఎం.భాస్కర్ రెడ్డి

రాజధాని అమరావతి పరిధిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఉండాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రలో నిలిచిపోతుందని పెనుకొండ ఏజెపి ఎం.భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన శనివారం పట్టణంలోని తన కార్యాలయంలో మాట్లాడుతూ న్యాయ వ్యవస్థ బాధితుల వైపు ఉంటుందనడానికి ఈ తీర్పు నిదర్శనం అన్నారు. ఈ తీర్పు అమరావతి పేదలకు ఊరట కలిగించిందన్నారు. అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఉండకూడదని, రియల్ ఎస్టేట్ వ్యాపారులే ఉండాలని వారికే భూములు ఉండాలన్నది చంద్రబాబు ఆకాంక్ష అన్నారు. ఆ ఆలోచనతోనే హైకోర్టులో ఎన్నో పిటిషన్లను వేయించినా హైకోర్టు తిరస్కరించిందన్నారు. రైతులకు ఖచ్చితంగా న్యాయం జరగాలన్నారు. అయితే రైతుల పేర్లు చెప్పుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునే వారికి హైకోర్టు తీర్పు చెంపపెట్టు అన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే పేదల ఇళ్ల పట్టాలు రద్దు చేస్తామని అచ్చెన్నాయుడు చెప్పడం హాస్యాస్పదమన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని అనడానికి ఇది నిదర్శనం అన్నారు.

విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

పెనుకొండ:పెనుకొండ శాఖా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన శిబిరం(సమ్మర్ క్యాంపు)ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాధికారి కె.మెహబూబ్ బాషా సూచించారు. ఈ మేరకు శనివారం స్థానిక గ్రంథాలయంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 నుంచి 10వ తరగతి విద్యార్థులు సెలవుల్లో రోజూ ఉదయం 9 నుంచి 11 గంటల వరకూ ఈ శిబిరాల్లో గ్రంథాలయంలోని పుస్తకాలను చదివి విజ్ఞానంపెంపొందించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సి.వెంకటరమణ, ఉపాధ్యాయులు పి.నరసింహులు, పాఠకులు, పిల్లలు పాల్గొన్నారు.

సోమందేపల్లి: స్థానిక గ్రంథాలయంలో విద్యార్థుల కోసం వేసవి విజ్ఞాన శిబిరాలు ఏర్పాటు చేస్తామని గ్రంథాలయ అధికారి మెహబూబ్‌బాషా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వేసవి సెలవుల్లో తల్లిదండ్రులు పిల్లలను గ్రంథాలయానికి పంపాలని సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎన్.శ్రీనివాసులు, క్రిష్టప్ప, జనార్దన్‌స్వామి, పాఠకులు, పిల్లలు పాల్గొన్నారు.

రొద్దం: రొద్దం శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం(సమ్మర్ క్యాంపు) నిర్వహిస్తామని గ్రంథాలయ అధికారి నాగరాజు తెలిపారు. స్థానిక గ్రంథాలయంలో కథల పుస్తకాలు, మహానుభావుల జీవిత చరిత్రలు, సైన్స్, క్విజ్, పురాణాలు, చరిత్ర, తదితర పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు. కార్యక్రమంలో పాఠకులు, పిల్లలు పాల్గొన్నారు.

వైభవంగా బండిశూల ఉత్సవాలు

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

మండలంలోని కాశేపల్లి, గుత్తిఅనంతపురం గ్రామాల పరిధిలో వెలసిన సుంకులమ్మ, ముత్యాలయ్య బండిశూల తిరుణాల ఉత్సవం శనివారం వైభవంగా జరిగింది. రెండు గ్రామాల ప్రజల ఐక్యమత్యంతో ఆలయం వద్దకు డప్పులతో ఊరేగింపుగా వచ్చి ప్రత్యేక పూజలు ఆచరించి రథాన్ని ఎద్దులచే లాగించారు. ఈ సందర్భంగా తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి , తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త జే.సీ అస్మిత్రెడ్డి అనుచరులతో వచ్చి పూజలు ఆచరించారు. ఎన్నడు లేనంతగా ప్రజలు ఉత్సవాలకు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయింది. అమ్మవారికి పూజలు ఆచరించిన తర్వాత రథాన్ని లాగించి భక్తులను ఉత్సాహపరిచారు. మండలంలోని ప్రజలే కాకుండా చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి సుంకులమ్మ, ముత్యాలయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భారీ బందోబస్తు

బండి శూల తిరుణాల ఉత్సవాలను ఈఏడాది ఎంతో ఉత్సాహంగా నిర్వహిస్తున్నందున అధిక సంఖ్యలో ప్రజలు తరలివస్తున్నందున ఆలయం ప్రాంగణంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇద్దరు సహాయ ఎస్పీలతోపాటు తాడిపత్రి,

గుంతకల్లు డిఎస్పీలు సీఎం గంగయ్య, నరసింగప్ప, పామిడి, గుత్తి, యాడికి సీఐ, ఆయా మండలాల ఎస్సైలతోపాటు పెద్దవడుగూరు ఎస్సైలు రాజశేఖరరెడ్డి పాల్గొని వందమందితో బందోబస్తు నిర్వహించారు. తిరుణాల ఉన్న ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగేలా వారు చర్యలు తీసుకున్నారు.

ప్రతిభ కనబరిచిన మినర్వా పాఠశాల విద్యార్థులు

మినర్వా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల హవా

అనంతపురం కలెక్టరేట్ : అనంతపురం అశోక్ నగర్ మినర్వా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనిబరిచారు. పాఠశాలకు చెందిన డిఎండి. ఆసిఫ్ 587, ఎం.షాగుఫ్తా 585, జెసి.గీతా 561, ఎం.బీబిసరా 556, టి.నీహా 534, ఎంఎండి ఖలీద్ 532, జి తేజశ్వివి 520, జి.షాలిని 519, ఎం.సానీయా 518, ఎం.రుద్రసాయి 515, ఎస్.నరేంద్ర 510, పి.అహ్మద్ రజా 501 మార్కులు సాధించారు. మిగతా విద్యార్థులంతా మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులందరిని మినర్వ పాఠశాల కరస్పాండెంట్ జి.భాస్కర్రెడ్డి అభినందించారు.

8 నుంచి సమ్మర్ క్యాంప్

అనంతపురం కలెక్టరేట్ : వేసవి సెలవుల్లో విద్యార్థుల కోసం నగరంలోని మహిళా, బాలల గ్రంథాలయంలో ఈ నెల 8 నుంచి 11వ తేదీ వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్పర్సన్ ఎల్ఎం.ఉమామోహన్రెడ్డి తెలిపారు. శనివారం మహిళా, బాలల గ్రంథాలయంలో సమ్మర్ క్యాంప్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎల్ఎం.మోహన్రెడ్డి, ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు ఎస్.మల్లికార్జున, గ్రంథాలయ సహాయ అధికారి జి.ప్రవల్లిక, వివి.వీరనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐకు సన్మానం

శింగనమల : స్థానిక ఎస్ఐ శ్రీనివాసులును శనివారం స్థానిక పోలీస్స్టేషన్లో ఘనంగా సన్మానించారు. ఇటీవల మండలంలోని నాగులగుడ్డం గ్రామంలో నిర్వహించిన వీరాంజనేయ స్వామి జాతరకు బందోబస్తుకు వచ్చిన సందర్భంగా ఘనంగా సన్మానించినట్లున గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజల్లో మమేకమై విధులు నిర్వహించడంలో ఎంతో సంతోషంగా ఉంటుందన్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాతర జరుపుకోవాలని సూచించారు.

పోలీస్స్టేషన్ తనిఖీ

ఆత్మకూరు : మండల కేంద్రంలోని పోలీస్స్టేషన్ను డిఐజి అమ్మిరెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి స్థానిక సిబ్బందిని విరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే పేకాట, మట్కా వంటి జూదాలపై నిఘా పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ రవిప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న డిఐజి అమ్మిరెడ్డి

హంస వాహనంపై స్వామివారిని ఊరేగిస్తున్న అర్చకులు, భక్తులు

హంసవాహనంపై నారసింహుడు

ప్రజాశక్తి-ఉరవకొండ

మండల పరిధిలోని పెన్నహోబిలంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారు హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారు మాడవీధుల్లో ఊరేగారు. వేకువజామున మంగళ వాయిద్యాల నడుమ ఉత్సవమూర్తులు, స్వామివారి మూలవిరాట్కు అర్చనలు, మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం హంస వాహనంపై ఆసీనులను చేసి ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఇఒ విజయ్కుమార్, అర్చకులు ద్వారాకనాథ్స్వామి, బాలాజీ, గుండురావు, ఉత్సవదాతలు, భక్తులు పాల్గొన్నారు.

ధర్మవరం డీఎస్పీగా శ్రీనివాసులు

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ధర్మవరం డీఎస్పీగా శ్రీనివాసులును నియమిస్తూ రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిరెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ధర్మవరం డీఎస్పీగా పనిచేస్తున్న రమాకాంత్ గత ఏడాది నవంబరులో వీఆర్కు వెళ్లాడు. అప్పటి నుంచి పెనుకొండ డీఎస్పీ హుస్సేన్ పీరా ఇన్ఛార్జి డీఎస్పీగా బాధ్యతలు నిర్వర్తిస్తూ వచ్చారు. ఈ క్రమంలో ధర్మవరం డీఎస్పీగా అనంతపురం పీటీసీలో పనిచేస్తున్న శ్రీనివాసులను ప్రభుత్వం నియమించింది.

వైభవంగా బెలగల్లేశ్వరస్వామి ఊరేగింపు

ప్రజాశక్తి-బెలుగుప్ప

మండల కేంద్రంలో వెలసిన కురుబల ఆరాధ్యదైవం బెలగల్లేశ్వరస్వామి ఊరేగింపు శనివారం వైభవంగా సాగింది. దాతల సహకారంతో మండల కేంద్రంలో నూతన ఆలయాన్ని నిర్మించారు. దీంతో కుల గురువు గోవిందవాడ మృత్యుంజయ వడియార్ నేతృత్వంలో ఉదయం స్వాములకు గంగపూజ, నవగ్రహ హోమం, ధూప దీప నైవేద్యం, మహా మంగళహారతి అనంతరం తీర్థ ప్రసాదాలు, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపి తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్రెడ్డి, రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, కళ్యాణదుర్గం తిప్పేస్వామి హాజరై మొక్కులు తీర్చుకున్నారు.

బెలగల్లేశ్వరస్వాములను ఊరేగిస్తున్న దృశ్యం

వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-ఆత్మకూరు

ఈనెల 8వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు మండల కేంద్రంలోని గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారిణి అధికారి నల్లమ్మ కోరారు. ఈమేరకు శనివారం గ్రంథాలయ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరాన్ని గ్రామీణ విద్యార్థులతోపాటు యువతకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 35 రోజులు పాటు కొనసాగే ఈ శిబిరంలో ఆకట్టుకునే విధంగా కథలు చెప్పడం, చదివించడం, వినిపించడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ అధికారి పెద్దన్న, సద్దన్నప్ప, నాగేంద్ర, సరళ, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో గోడపత్రికలను విడుదల చేస్తున్న దృశ్యం

రామగిరి : రామగిరి శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం ఈనెల 8 నుంచి జూన్ 11 వరకు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ శిక్షణ శిబిరానికి సంబందించిన పోస్టర్లను ఎంపిడిఒ అజాద్, తహశీల్దార్ నారాయణస్వామి, రామగిరి సర్పంచి నాగరాజు, వైసిపి నాయకులు ముత్యాలు చేతుల మీదుగా శనివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ శాఖ అధికారి ఎస్. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 8 నుంచి జూన్ 6 వరకు జరిగే వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి శ్రీధర్ కోరారు. శనివారం స్థానిక గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరానికి సంబందించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గంగాధర్, శొంఠి జయ ప్రకాష్, కల్లూరు ఉమర్ ఫారూక్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ పరీక్ష రాసిన విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ నాయకులు, గేట్స్ కళాశాల సిబ్బంది

గేట్స్లో మోడల్ ఎంసెట్

ప్రజాశక్తి-గుత్తి

స్థానిక గేట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం ఎంసెట్ మోడల్ ఆన్లైన్ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఎండి గజ్జల రఘునాథ్రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి ర్యాంకు తెచ్చుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి. రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో దాదాపు 300 మంది విద్యార్థులు మోడల్ పరీక్ష రాసినట్లు తెలిపారు. ఈ పరీక్ష విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకీ, చందు, బాషా, తదితరులు పాల్గొన్నారు.

వేసవి బడులను సద్వినియోగం చేసుకోండి

పరిగి : మండల కేంద్రంలోని గ్రంథాలయంలో విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వేసవి బడులను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి విజయ కుమారి వెల్లడించారు. శనివారం గ్రంథాలయంలో వేసవి బడుల పోస్టర్లను ఆమె విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోవిందప్ప, సర్పంచ్ భర్త శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ స్కూల్ విద్యార్థుల ఘన విజయం

592 మార్కులతో జిల్లా స్థాయిలో గుర్తింపు

ప్రజాశక్తి అనంతపురం

సుదీర్ఘకాలంగా విద్యారంగంలో అత్యుత్తమ స్థానంలో నిలిచిన లక్ష్మీస్కూల్ విద్యార్థులు ఈ సారి పది ఫలితాల్లోనూ ఘనవిజయం సాధించారు. హారిక అనే విద్యార్థిని 592 మార్కులతో జిల్లా స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచింది. టి.మోనిస రెడ్డి(588), శర్వాణి(587) సంజనా(586), కీర్తనా(586), టి.హరికాంత్(586), పి.గుణప్రియా(585), దిలీప్ కుమార్(583), పి వైష్ణవి(583), కె ఆదర్శ్(583), బాబా ఫర్హీన(583) మార్కులను సాధించారు. 580 మార్కులపైన 16 మంది, 570 మార్కులు పైబడి 36 మంది, 560 మార్కులు పైబడి 64 మంది, 550 మార్కులపైన 82 మంది సాధించారు. ఇంతటి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను పాఠశాల కరెస్పాండెంట్ మధుసూధన్ రెడ్డి అభినందించారు.

బాలాజీ హైస్కూల్ విజయకేతనం

కరస్పాండెంట్ కె.రామిరెడ్డి

పదోతరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన బాలాజీ హైస్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి-అనంతపురం

రుద్రంపేట పంచాయతీ ఆలమూరు రోడ్డులో ఉన్న బాలాజీ ఇంగ్లీష్ మీడియం హైస్కూలు విద్యార్థులు ఎస్ఎస్సి ఫలితాల్లో 99 శాతం ఉతీర్ణత సాధించారు. పాఠశాలకు చెందిన జి.జ్ఞాపిక 564, ఎం.లావణ్య 554, పి.దీపిక 527 మార్కులు సాధించి పాఠశాల టాపర్స్‌గా నిలిచారని కరస్పాండెంట్ కె.రామిరెడ్డి తెలిపారు. అత్యధిక మంది విద్యార్థులు మొదటి శ్రేణిలో ఉతీర్ణత సాధించినట్లు తెలిపారు. తమ పాఠశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో బోధన చేయడంతో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు.

సంక్షేమ హాస్టల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి అనంతపురం

పదవ తరగతి ఫలితాల్లో సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ఉమెన్ అండ్ ఫోర్స్ మెంట్ అధికారి కుష్బు కొఠారి తెలిపారు. 521 మంది విద్యార్థులు హాజరుకాగా 363 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారన్నారు. ప్రథమ శ్రేణిలో 150 మంది, ద్వితీయ శ్రేణిలో 117 మంది, తతీయ శ్రేణిలో 96 మంది ఉత్తీర్ణులు అయినట్టు తెలిపారు. అతి సాధారణ విద్యార్థులతో అసాధారణమైన ఫలితాలు సాధించడం సంతోషకరంగా ఉందని తెలిపారు.

మండువేసవిలో వానలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సాధారణంగా మే మాసం వచ్చిందంటే మండుటెండలు హడలెత్తించేవి. ఈసారి అదే పరిస్థితి ఏప్రిల్ నెలకొన్నప్పటికీ చివరి వారంలో వరుసగా పడుతున్న వర్షాలతో వాతావరణంలో మార్పు కనిపిస్తోంది. ఎండ వేడిమి కాస్త తగ్గుముఖం పట్టినట్టే కనిపిస్తోంది. ఈ వారంలో పడిన అకాల వర్షాలతో రైతులకు మాత్రం తీరని నష్టాలనే మిగుల్చాయి. జిల్లాలో ప్రధానంగా ఉద్యానవన పంటలకు నష్టం చేకూరుతోంది. మే నెల సాధారణ వర్షపాతం జిల్లాలో కేవలం 2.9 మిల్లీమీటర్లు అయితే పడిన వర్షపాతం 46.6 మిల్లీమీటర్లు అంటే సాధారణం కంటే 1514 శాతం అధికంగా వర్షపాతం నమోదయింది. ఈ ఏడాది మొత్తంగా అంటే 2022 జూన్ ఒకటి నుంచి మే ఆఖరు వరకు జిల్లా సాధారణ వర్షపాతం 478.7 మిల్లీమీటర్లు అయితే పడింది 738.3 మిల్లీమీటర్లు సాధారణం కంటే 54 శాతం అధికంగా పడింది. మే నెలలో అధికంగా పడుతున్న వర్షాలతో పంటలపై తీవ్ర ప్రభావమే చూపుతోంది. సాధారణ పంటలకు సంబంధించి సుమారు రెండు వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్టు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. ఇందులో వరి పంట నూర్పిడి సమయంలో ఈ నష్టం జరిగింది. ఉద్యానవన పంటలు చూస్తే అరటి, మామిడి పంటలపై తీవ్ర ప్రభావముంది. మండు వేసవిలో పడుతున్న అకాల వర్షాలు రైతాంగానికి తీరని నష్టాన్ని మిగల్చాయి. మార్చిలో కురిసిన వడగండ్ల వానకు ఉద్యానవన రైతుకు తీరని నష్టం జరిగింది. సుమారు రూ.200 కోట్ల పంటనష్టం జరిగింది. దీంతో ఇప్పుడు పడిన వర్షాలకు మరింత నష్టం జరిగింది. ఈ నష్టానికి సంబంధించి ప్రభుత్వం వైపు నుంచి ఎటువంటి ప్రకటనా వెలువడలేదు. ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తుందా లేదా అన్నది దానిపై ప్రభుత్వం వైపు నుంచి అధికారిక ప్రకటనేది వెలువడలేదు. జిల్లాకు ఏప్రిల్ ఆఖరు వారంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి నార్పలకు విచ్చేశారు. ఆ సమయంలోనూ దీనిపై ప్రకటనేది చేయలేదు. అయితే వాతావరణం కాస్త చల్లబడటంతో సాధారణ జనం ఊపిరి పీల్చుకుంటున్నారు. తక్కువ సమయంలోనే వేసవికాలం ముగిసిందని భావిస్తున్నారు.

ఈ వారంలో మంత్రుల పర్యటనలు జిల్లాలో జోరుగా సాగాయి. వైద్యఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని జిల్లాలో పర్యటించారు. అయితే ఈ పర్యటన ద్వారా జిల్లాకు చేకూరిన ప్రయోజనం శూన్యమనే చెప్పాలి. మొక్కుబడి పర్యటనలాగానే సాగిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇదే రోజు ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, పర్యాటక శాఖ మంత్రి రోజా కూడా విచ్చేశారు. అయితే వారు ఒక ప్రయివేటు రెస్టారెంటు ప్రారంభానికే పరిమిత మయ్యారు. వారి శాఖలకు సంబంధించిన సమీక్షలు సైతం చేయలేదు. జిల్లాలో వర్షాలతో పెద్దఎత్తున పంటనష్టం జరిగినప్పటికీ ఇప్పటి వరకు ఏ ఒక్క మంత్రి కూడా పంటనష్టంపైగాని, అంచనాలపైనా కూడా సమీక్ష జరిపిన దాఖలాల్లేవు. ఈ నెల గడుస్తూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమూ కానుంది ఆ సమయానికి విత్తన పంపిణీ జరగాల్సి ఉంటుంది. ఉమ్మడి జిల్లాలో సుమారు 1.78 లక్షల క్వింటాళ్ల వరకు పంపిణీ జరగాలంటే ఈ మాసంలో విత్తన సేకరణ జరగాల్సి ఉంది. ధర ఈ వారంలో ఖరారైంది. ఇప్పటి నుంచి ఈ తక్కువ సమయంలో ఏ రకంగా విత్తన సేకరణ చేపడతారు. పంపిణీ నెలాఖరుకు పూర్తవుతుందా లేదా అన్న సందేహాలూ ఉన్నాయి. వీటిపై దృష్టి సారించి అధికార యంత్రాంగాన్ని నడిపించాల్సి ఉంటుంది.. దీనిపై అటు జిల్లా మంత్రులుగాని, సంబంధిత శాఖల మంత్రులు కూడా జిల్లాలో సమీక్ష జరుపుతున్న దాఖలాల్లేవు.

రూట్స్ స్కూల్ విద్యార్థుల అద్భుత ఫలితాలు

అత్యుత్తమ మార్కులు సాధించిన హైందవి, తనుశ్రీ

అనంతపురం : నగరంలోని బళ్లారి రోడ్డు నందు ఉన్న రూట్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. 100% ఉత్తీర్ణత సాధించినారు అని తెలుపుటకు సంతోషిస్తున్నాము. పాఠశాలకు చెందిన హైందవి 584 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచింది. తనుశ్రీ(578), మదుల రెడ్డి(567) మార్కులు సాధించి తరువాతి స్థానాల్లో నిలిచారు. పరీక్ష హాజరైన విద్యార్థుల్లో 50 శాతం విద్యార్థులు 500కుపైగా మార్కులు సాధించినారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులు, ఉపాధ్యాయులకు పాఠశాల కరస్పాండెంట్ జి.చెన్నక్రిష్ణారెడ్డి డైరెక్టర్ ఎ.గోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జి.వసంతలక్ష్మిలు అభినందనలు తెలిపారు.

విశ్వభారతి విజయభేరి

అనంతపురం : నగరంలోని కొవ్వూరు నగరం చెందిన విశ్వ భారతి పాఠశాల విద్యార్థులు పది ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించి విజయభేరి మోగించారు. పాఠశాల కరస్పాండెంట్ అనసూయ మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా 10 ఫలితాలలో ఉత్తమ స్థాయి ఫలితాలు సాధిస్తున్న తమ విద్యా సంస్థ ఈ ఏడాది కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు 94 మంది పరీక్షలకు హాజరు కాగా 92 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. 550కి పైగా 37 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా 66 మంది విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించినట్లు తెలిపారు. పాఠశాలకు చెందిన ప్రీతి, అలరుద్దీన్ 591 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచారని చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం సుగుణాకర్, అనసూయలు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

జ్ఞాన సరస్వతి విద్యార్థుల హవా

భరత్‌రెడ్డి 559

అనంతపురం : శనివారం వెలువడిన పది ఫలితాలలో నగరంలోని జ్ఞాన సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. వందశాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు పాఠశాలకు చెందిన భరత్ రెడ్డి 559 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచారు. యోగేష్ 548 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. గణితం, సైన్స్ సబ్జెక్టులలో 98 శాతం మార్పులు సాధించి సత్తా చాటారని పాఠశాల కరస్పాండెంట్ శ్రీవత్స తెలిపారు.

వైస్‌ఎంపిపి భర్తపై చేయిచేసుకున్న కానిస్టేబుల్

పోలీసు స్టేషన్ వద్ద వైసిపి నాయకుల ఆందోళన

ప్రజాశక్తి-పరిగి

పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాసమస్యలను తెలిపేందుకు వెళ్లిన వైస్ ఎంపిపి భర్తపై కానిస్టేబుల్ చేయిచేసుకున్నాడు. కానిస్టేబుల్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ వైసిపి కార్యకర్తలు పోలీసు స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ ఘటన శనివారం ఉదయం పరిగి పోలీసు స్టేషన్ వద్ద చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... శనివారం ఉదయం ఓ సమస్యపై మాట్లాడేందుకు వైసిపి నాయకుడు పరిగి మండల వైస్ ఎంపీపీ వేదవతి భర్త నరసింహారెడ్డి పోలీసు స్టేషన్‌కు వెళ్లాడు. అక్కడ ఎస్ఐ నరేంద్రతో మాట్లాడి బయటకు వస్తున్న సమయంలో గేటు వద్ద ఉన్న కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డితో చిన్నపాటి ఘర్షణ నెలకొంది. మాట్లాడుతున్న సమయంలోనే కానిస్టేబుల్ వైసిపి నాయకుడు నరసింహారెడ్డిపై చేయి చేసుకున్నాడు. దీంతో ఒక్కసారిగా అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలంటూ వైసిపి నాయకులు పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. కానిస్టేబుల్ వేణుగోపాల్‌రెడ్డిపై కేసు నమోదు చేసి, అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. తనకు న్యాయం జరగకపోతే తన భార్యతో ఎంపీటీసీ పదవికి రాజీనామా చేయిస్తానని నరసింహారెడ్డి తెలియజేశారు. దీనిపై స్పందించిన ఎస్ఐ నరేంద్ర నరసింహారెడ్డితో మాట్లాడారు. ప్రజాప్రతినిధి భర్త అయిన తనపై చేయిచేసుకోవడం ఏమిటంటూ ఆయన ప్రశ్నించారు. చేయిచేసుకున్న కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకునేలా పెనుగొండ డీఎస్పీ కార్యాలయంకు నివేదిక పంపుతామని ఎస్ఐ హామీ ఇచ్చారు. దీంతో నాయకులు ఆందోళన విరమించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.

సెల్ నెం: 94900 99295

విజ్ఞప్తి ...

స్థానిక వార్తల కోసం ప్రజాశక్తి చందా దారులుగా చేరండి. 9490099656, 9490099321 నెంబర్లను సంప్రదించండి.